## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:289 | బుధవారం మే 20, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఆ శునకాల కారుణ్య మరణానికి అనుమతి: సుప్రీం కీలక ఆదేశాలు



జనసమ్మర్ద ప్రాంతాల నుంచి వీధి కుక్కలను తరలించాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలను మార్చాలని కోరుతూ సుప్రీంకోర్టుకు పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిని పరిశీలించిన అత్యున్నత న్యాయస్థానం ఆ అభ్యర్థనలను తోసిపుచ్చింది. గత ఆదేశాలను మార్చేందుకు తిరస్కరించింది. పాఠశాలలు, ఆసుపత్రులు వంటి బహిరంగ ప్రదేశాల నుంచి తరలించిన శునకాలను తిరిగి ఆ ప్రాంతాల్లో వదిలేయొద్దని స్పష్టం చేసింది. వాటి సంతానోత్పత్తిని నియంత్రించేందుకు, ప్రజలకు భద్రత కల్పించడంపైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పలు ఆదేశాలు జారీ చేసింది.

2లో..

## తీవ్ర ఆర్థిక సంక్షోభం రాబోతోంది: రాహుల్ గాంధీ



దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. మున్ముందు చాలా కష్టకాలం రానుందని చెప్పిన ఆయన.. చాలా సంవత్సరాలుగా చూడని తీవ్ర ఆర్థిక సంక్షోభం రాబోతోందన్నారు. అదానీ, అంబానీ వంటి వారిపై ఇది ఎటువంటి ప్రభావం చూపదని.. దేశ యువత, రైతులు, చిన్న వ్యాపారులపైనే తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నారు.రెండు రోజుల పర్యటనలో భాగంగా తన సొంత నియోజకవర్గం రాయ్‌బరేలీకి చేరుకున్న రాహుల్.. అక్కడ మీడియాతో మాట్లాడారు. పొదుపు చర్యలకు పిలుపునిచ్చిన ప్రధాని మోదీ వాటిని ఆయన మాత్రం పాటించడం లేదని విమర్శించారు. విదేశాలకు వెళ్లవద్దని చెబుతూ.. ప్రపంచ పర్యటనలు చేస్తున్నారన్నారు.

2లో..



## ఏపీలో వెయ్యి మినీ మార్టులు ఏర్పాటు చేస్తాం: మంత్రి నాదెండ్ల మనోహర్

దిల్లీ: రాబోయే రోజుల్లో ఏపీలో వెయ్యి మినీ మార్టులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రెండో రోజు దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు.

2లో

## తిరుమలలో భవనంపై నుంచి పడి కార్మికుడి మృతి



2లో

తిరుమల: మూడంతస్తుల భవనంపై నుంచి పడి కార్మికుడు మృతి చెందిన ఘటన తిరుమలలో చోటు చేసుకుంది.

## తీరం మనదే.. వేటా మనదే.. రాజీలేదు: సీఎం చంద్రబాబు

- “తీరం మనదే.. బోటు మనదే.. వేటా మనదే.. రాజీలేదు” అని సీఎం చంద్రబాబు స్పష్టం
- పొరుగు రాష్ట్రాల బోట్లు చొరబడితే వెంటనే అప్రమత్తమవుతామని హెచ్చరిక
- బోటు చొరబడగానే కలెక్టర్‌కు మెసేజ్ వచ్చే వ్యవస్థ ఏర్పాటు
- మత్స్యకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీఎం హామీ
- వేట నిషేధ సమయంలో కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక భరోసా



కావలి: “తీరం మనదే.. బోటు మనదే.. వేటా మనదే.. రాజీలేదు. ఎవరైనా వస్తే రానిచ్చే పరిస్థితి లేదు. భయపడేది లేదు. ఎవరికోసమో మన జీవనోపాధి కోల్పోవడమేంటి? మన తీరంపై మనకే హక్కులు. పొరుగు రాష్ట్రాలు రావడానికి లేదు. బోటు చొరబడగానే కలెక్టర్‌కు మెసేజ్ వస్తుంది. మెసేజ్ రాగానే అప్రమత్తమవుతాం.. ఎవరినీ రానివ్వం” అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా కావలిలో ‘మత్స్యకారుల సేవ’ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సీఎం మాట్లాడారు.“మత్స్యకారులకు ఎల్లప్పుడూ ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఆర్థిక భరోసా ఇస్తున్నాం. చరిత్రలో తొలిసారిగా రూ.260 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో వేశాం. గతేడాది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్ల సాయం అందించాం.

2లో..



## ‘నీట్’పై ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నతస్థాయి సమీక్ష



- రీ-నీట్ పరీక్షపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నతస్థాయి సమీక్ష
- కట్టుదిట్టమైన భద్రత, ప్రోటోకాల్‌తో పరీక్ష నిర్వహించాలని అధికారులకు ఆదేశం
- పరీక్షలో పారదర్శకత, సమగ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన
- గత పరీక్షలో గుర్తించిన లోపాలను సరిదిద్దాలని ఆదేశాలు
- కలెక్టర్లు, ఎస్పీలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని సూచన
- పరీక్షా కేంద్రాల వద్ద భద్రతపై రాజీ పడొద్దని హెచ్చరిక

2లో

## పాలమూరు-రంగారెడ్డిని బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసింది: మంత్రి జూపల్లి

- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాప్యం లేకుండా నిధులు కేటాయిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ
- ప్రాజెక్టును 90% పూర్తిచేశామని బీఆర్ఎస్ చెప్పడం దారుణమని మంత్రి జూపల్లి వ్యాఖ్య



2లో

## ఆ పిటిషన్లను విచారిస్తాం: సుప్రీంకోర్టు



- హిందూ దేవాలయాలపై రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ అంశంపై పిటిషన్లను విచారించనున్న సుప్రీంకోర్టు
- ఏపీ, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి చట్టాల రాజ్యాంగబద్ధతపై సవాల్
- గతంలో హైకోర్టులను ఆశ్రయించాలని ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించిన సుప్రీంకోర్టు
- గతేడాది ఏప్రిల్‌లో ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్న జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం
- దేవాలయాల నిర్వహణపై రాష్ట్ర నియంత్రణ చెల్లుబాటు అంశంపై విచారణ
- కమిషనర్ల అధికారాలు, ట్రస్టీల నియామకాలపై పిటిషన్లలో అభ్యంతరాలు

2లో

## కౌండిన్య స్టడీ సర్కిల్స్, ఫంక్షన్ హాళ్లు ఏర్పాటు చేస్తాం

- గౌడ కులస్తులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి కృషి చేయాలి
- గీత కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించాలి
- ప్రమాద బారిన పడిన కుటుంబాలను ఆదుకోవాలి



నెల్లూరు నగరంలోని కిసాన్ నగర్ వద్ద ఉన్న సాయి గెస్ట్ హౌస్ నందు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్, రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణను నెల్లూరు జిల్లా గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తిరకాల సీనయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో వేలాదిగా ఉన్న గౌడ కులస్తులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

2లో..

## తెలంగాణ విజ్ఞప్తి మేరకు.. కేఆర్ఎంబీ సమావేశం మరోమారు వాయిదా




2లో



## డిజిటలైజేషన్‌తో మారుతున్న జర్నలిజం

- ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి
- ఆధునికి సాంకేతికతపై జర్నలిస్టులకు శిక్షణ
- మీడియా అకాడమీ చర్చలో సీనియర్ జర్నలిస్టుల వెల్లడి

నేటి డిజిటల్ యుగంలో జర్నలిజం రంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో మీడియా వృత్తిదారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. తెలంగాణ, మీడియా అకాడమీ,

2లో..

# మిల్లుల్లో ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలి

-మిల్లు యజమానులను ఆదేశించిన కలెక్టర్ హైమావతి



జనసముద్రం న్యూస్ కోహెడ మే 19: (కోహెడ ప్రసాదరావు)

మిల్లుల్లో ఎక్కువ మంది హమాలీలను అందుబాటులో ఉంచుకుని ధాన్యం దిగుమతికి వేగవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి మిల్లర్ యజమానులను ఆదేశించారు.మంగళవారం సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వీరన్నపేట మండలం శివ సాయి బాలాజీ రైస్ మిల్ లో దిగుమతి ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని దిగుమతి చేసే ప్రతి మిల్లుకు నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ధాన్యం దిగుమతి జరగాలని తెలిపారు.దిగుమతిలో జాప్యం కాకుండా ఎక్కువమంది హమాలీలను అందుబాటులో ఉంచి షిఫ్ట్ లా వారిగా పని చేయించాలని ఆదేశించారు.గ్రామాల్లో స్థానికంగా పని చేసే హమాలీలను సమకూర్చుకుని ఎక్కడ కొనుగోలు కేంద్రాల్లో అక్కడ హమాలీలు పనిచేస్తే మిల్లులో దిగుమతికి ఆలస్యం కాదని ఈ బాధ్యతను స్థానిక తహసీల్దార్ చూసుకోవాలని ఆదేశించారు.ధాన్యం దిగుమతి కాగానే మిల్లర్ అక్నాలజ్మెంట్, ట్రక్ షిట్ జెనరేట్, ఓపిఎంఎస్ అప్లోడ్ పెండింగ్ ఉంచకుండా వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ దిలీప్ కుమార్, ఏపీఎం తదితరులు ఉన్నారు.

# కోటప్పకొండ లో జరిగే శిక్షణ తరగతులను విజయవంతం చేయండి



జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా, మే 19;

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో జూన్ 1 నుండి 5వ తేదీ వరకు కోటప్పకొండలో జరిగే రాష్ట్ర స్థాయి యువజన విద్యా-సిద్ధాంతిక-సాంస్కృతిక శిక్షణ తరగతులను విజయవంతం చేయండి . మాచర్ల పట్టణంలో సిపిఐ కార్యాలయంలో నిరుద్యోగ యువతతో కలిసి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు, సిపిఐ పట్టణ కార్యదర్శి మిద్దె పోగు బాబురావు, ఏఐవైఎఫ్ నాయకులు జొన్నలగడ్డ దీనబాబు, కిరణ్ కుమార్, పత్రా వెంకటేష్, దర్శనపు మహేష్, దుర్గం హరీష్, పొట్టి పోగు కృపాదానం, దుర్గం కనకయ్య, దుర్గం ఆదాము, డిహెచ్ పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరు కిరణ్ కలిసి కరపత్రాలను విడుదల చేశారు.

# గువ్వల చెరువు ఘాటుపైన బోల్తాపడ్డ ఆయిల్ ట్యాంకర్





రామాపురం. జనసముద్రం న్యూస్ మే. 19

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం గువ్వల చెరువు ఘాట్ రోడ్లో ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడి ఆయిల్ అంతా రోడ్డు అంతా విస్తరించింది కావున
వాహనదారులు మరియు ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి. పడిపోవడం జరుగుతుందని ముందు జాగ్రత్త చర్యగా రామాపురం. ఎస్సై శివ కుమార్ ఆదేశాల మేరకు రామాపురం పోలీస్ వారు గువ్వల చెరువు టీడీపీ నాయకుడు అజాం సహకారంతో రోడ్డుపై కంకర చిప్స్ తోలించడం జరిగినది అలాగే ఆయిలు పైన కంకర దుమ్ము వేయడం జరిగినది అయినా కూడా వాహనదారులు జాగ్రత్తగా వెళ్ళవలెనని పోలీస్ వారు హెచ్చరికలు జారీ చేశారు

# కౌండిన్య స్టడీ సర్కిల్స్, ఫంక్షన్ హాళ్లు ఏర్పాటు చేస్తాం

మొదటి పేజీ తరువాయి

బీసీ కార్పొరేషన్, సెట్నల్, జిల్లా కేంద్ర పరిశ్రమల శాఖ, స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా తదితర సంస్థల ద్వారా లబ్ధి పొంది పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కోరారు. గౌడ కులస్తులకు తన వంతు సహాయ సహకారాలను ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. పార్లమెంటులో సైతం దేశంలోని గౌడ్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ప్రకటించారు. నూతనంగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా తిరకాల సీనయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. జిల్లాలో గౌడ్ భవనాల నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

**సమస్యల పరిష్కారానికి కృషి**

అనంతరం తిరకాల సీనయ్య గౌడ్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో వేలాదిగా ఉన్న గౌడ కులస్తులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యంగా గీత కార్మికులు సరైన వ్యాపారం లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ప్రాణాలకు సైతం భద్రత కరువై నిత్యం ప్రమాదాల బారిన పడుతూ కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని తెలిపారు. నగరంలో కౌండిన్య కళ్యాణ మండపం, కౌండిన్య స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. నెల్లూరు జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో మద్యం, బెల్ట్ షాపుల బెడదను తగ్గించాలని కోరారు. గీత కార్మికులకు మల్టీ ట్రీ క్లైంబర్స్ ప్రభుత్వం ఉచితంగా అందజేయాలని, హెడ్ టార్చ్ లైట్లు, మోటార్ సైకిళ్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు ఎక్స్గ్రేషియా, ఇన్సూరెన్స్ తక్షణమే వచ్చేలా కృషి చేయాలని, వారి పిల్లలకు ఉచిత విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వాల పరంగా పెన్షన్లు, సంక్షేమ పథకాలను త్వరితగతిన అందేలా చూడాలని తెలిపారు.

**నాయకుల సంఘీభావం**

ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం నాయకులు అన్నం దయాకర్ గౌడ్, పెంపులూరు భాస్కర్ గౌడ్, తుళ్లూరు మల్లికార్జున గౌడ్, ఏపూరి రమేష్ గౌడ్, ముక్కు రాధాకృష్ణ గౌడ్, జడపల్లి రాజారావు గౌడ్, తిరకాల మోహన్ బాబు గౌడ్ మరియు ఇతర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పాలమూరు-రంగారెడ్డిని బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసింది: మంత్రి జూపల్లి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు జాప్యం లేకుండా నిధులు కేటాయిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ ప్రాజెక్టును 90 శాతం పూర్తిచేసినట్లు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం దారుణమన్నారు. హైదరాబాద్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు చెందిన మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మీడియాతో మాట్లాడారు. హంతకులే దొంగ ఏడుపులు ఏడ్చినట్లు బీఆర్ఎస్ నేతలు 'పాలమూరు పోరుయాత్ర' పేరిట పాదయాత్ర చేస్తామనడం విడ్డూరమని వాకిటి శ్రీహరి అన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లలో ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదో చెప్పి ప్రజల వద్దకు వెళ్లాలని హితవు పలికారు. పొర్లుదండాలు పెట్టినా పాలమూరు ప్రజలు ఆ పార్టీని నమ్మరన్నారు. రెండేళ్లలో పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేస్తామని గతంలో కేసీఆర్ అన్నారని జూపల్లి గుర్తుచేశారు. రూ.లక్ష కోట్ల ప్రాజెక్టుకు సుమారు రూ.25 వేల కోట్లే ఖర్చు చేశారని చెప్పారు. ఈ ప్రాజెక్టును బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిందన్నారు. పాదయాత్ర చేసే నైతిక హక్కు బీఆర్ఎస్ నేతలకు లేదని చెప్పారు. ధనిక రాష్ట్రాన్ని అప్పగిస్తే రూ.లక్షల కోట్ల అప్పులు మిగిల్చి ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తిచేయలేదని జూపల్లి విమర్శించారు.

# డిజిటలైజేషన్‌తో మారుతున్న జర్నలిజం

మొదటి పేజీ తరువాయి

చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నాంపల్లిలోని మీడియా అకాడమీ భవనంలో మంగళవారం నిర్వహించిన జర్నలిస్టుల చర్చా కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు, అకాడమీకి అనుబంధ సభ్యులు పాల్గొని మీడియా రంగ భవిష్యత్ దిశ, డిజిటలైజేషన్, మీడియా చట్టాలు, శిక్షణ కార్యక్రమాలు, జర్నలిస్టుల సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సమాచార,పౌర సంబంధాల శాఖ ప్రత్యేక ప్రధాన కమిషనర్ జి. ముకుంద్ రెడ్డి, కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులను అభినందించారు. జర్నలిజం డిగ్రీ చదివే రోజుల్లో పత్రికల ఎడిటోరియల్స్ చదవడం ద్వారా సివిల్ సర్వీసులపై ఆసక్తి పెరిగిందని, అదే తన విజయానికి పునాది అయిందని తెలిపారు. నేడు మీ అందరి ముందుకు రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. సమావేశంలో ఐ. వెంకట్ రావు మాట్లాడుతూ మీడియా అకాడమీ చేపడుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ మరిన్ని పుస్తకాలను అకాడమీకి అందజేస్తానని తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ జర్నలిజం తనకు ధైర్యం, గుర్తింపు ఇచ్చిందని పేర్కొంటూ అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు. ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక జర్నలిజానికి అనుగుణంగా అకాడమీ డిజిటల్ క్లాసులు, ఇంక్యూబేటర్ ఏర్పాటు చేయాలని, గ్యాగ్ ఆర్డర్ వంటి అంశాలపై చర్చలు నిర్వహించాలని సూచించారు. దేవులపల్లి అమర్ మాట్లాడుతూ 16 మంది వెటరన్ జర్నలిస్టుల వీడియోలను పుస్తకాల రూపంలో తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సభ్యులు మీడియా రంగంలో కృత్రిమ మేధస్సు ప్రభావం పెరుగుతోందని, జర్నలిస్టులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఆధునిక శిక్షణా కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాములు, డెస్క్ జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణలు నిర్వహించాల్సిన
అవసరం ఉందని సూచించారు. అకాడమీ భవనంలోని డిజిటల్ సదుపాయాలు, ఆధునిక ఆడిటోరియం, బోర్డు రూమ్, లైబ్రరీ, కంప్యూటర్ రూమ్ వంటి వసతులను మరింత సమర్థవంతంగా వినియోగించి జర్నలిస్టులకు ప్రయోజనం కలిగించాలని అభిప్రాయపడ్డారు. పాత పత్రికలు, అరుదైన పుస్తకాలు, నిజాం కాలం నాటి ప్రచురణలు, తెలుగు గ్రంథాలు తదితరాలను డిజిటలైజ్ చేసి భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. పలువురు సీనియర్ జర్నలిస్టులు తమ వద్దనున్న విలువైన పుస్తకాలను మీడియా అకాడమీ లైబ్రరీకి విరాళంగా అందిస్తామని తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ మీడియా చట్టాలలో కాలానుగుణ మార్పులు అవసరమని, సోషల్ మీడియాకు ప్రత్యేక ప్రవర్తనా నియమావళి తీసుకురావాలని పేర్కొన్నారు. మహిళా జర్నలిస్టులు మరియు గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జర్నలిజం అనేది సమాజానికి అద్దం పట్టే వృత్తి అని, భయపడకుండా నిజాయితీతో వార్తలను ప్రజలకు అందించాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. మీడియా అకాడమీ 1996 నుండి జర్నలిస్టుల అభివృద్ధికి విశేష సేవలు అందిస్తోందని, పుస్తక ప్రచురణలు, మోనోగ్రాఫ్‌లు, శిక్షణా కార్యక్రమాలు మీడియా రంగానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అభినందించారు. చర్చా కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్రీ కె. రాంచందర్ మూర్తి, కేశవరావు దాసు, ఎస్. నాగేష్ కుమార్, డి. అమర్, బండారు శ్రీనివాస్ రావు, రవీందర్ ఎం.పీ., దిలీప్ రెడ్డి, మాదభూషి శ్రీధర్, ఎం. సుబ్బారావు, జగన్, ఆర్.వి. రామారావు,
ఎస్. వినయ్ కుమార్, వై. నరేందర్ రెడ్డి, విరాహత్ అలీ తదితరులు పాల్గొని మీడియా రంగంలో వస్తున్న మార్పులు, డిజిటలైజేషన్, జర్నలిస్టుల శిక్షణ, మీడియా చట్టాలు, సోషల్ మీడియా ప్రభావం, పుస్తక ప్రచురణలు, అకాడమీ భవిష్యత్ కార్యాచరణపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మీడియా అకాడమీ చేపడుతున్న కార్యక్రమాలను పలువురు ప్రశంసించారు. జర్నలిస్టుల సంక్షేమం, శిక్షణ, డిజిటలైజేషన్, మీడియా ఆధునీకరణ దిశగా అకాడమీ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రముఖులందరిని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు శాలువాలతో సీనియర్ జర్నలిస్టులను సత్కరించారు.

# తీరం మనదే.. వేటా మనదే.. రాజీలేదు: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

ఇవాళ 1,30,796 కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సాయం అందించాం. 2014-19లో మత్స్యసంపద ఉత్పత్తి 19.18శాతం పెరిగింది. కానీ, వైకాపా హయాంలో నాలుగు రెట్లు పడిపోయింది. వ్యవసాయం, నిర్మాణ రంగం తర్వాత.. మత్స్య సంపదపైనే ఎక్కువ మంది ఆధారపడ్డారు. దేశంలో రొయ్యల ఉత్పత్తిలో 80శాతం ఏపీ నుంచే ప్రపంచానికి ఎగుమతి అవుతున్నాయి. సముద్రపు నీటితో సీవీడ్ కల్చర్ చేస్తే డబ్బులే.. డబ్బులు. మగవాళ్లు వేటకు వెళ్తే.. మహిళలు సీవీడ్ పండించాలి. మహిళలకు ఆదాయం పెంచే మార్గాలు సూచిస్తున్నా.. పాటించండి. మత్స్యకారుల జీవితాలు మెరుగుపడాలి. వారి జీవితాల్లో వెలుగు నింపే బాధ్యత ఈ ప్రభుత్వానిది" అని సీఎం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో వెయ్యి మినీ మార్టులు ఏర్పాటు చేస్తాం: మంత్రి నాదెండ్ల మనోహర్

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రానికి చెందిన పలు కీలక అంశాలపై వారితో చర్చించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మినీ మార్టుల ద్వారా మిల్లెట్స్ కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని మనోహర్ తెలిపారు. మినీ మార్టులలో మార్కెట్ ధరల కంటే తక్కువకు నాణ్యమైన సరకులు అందజేస్తామన్నారు. మరోవైపు.. అరకు కాఫీని దేశవ్యాప్తంగా అన్ని మిలిటరీ క్యాంటీన్లలో ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారని మంత్రి వివరించారు.

# తిరుమలలో భవనంపై నుంచి పడి కార్మికుడి మృతి

మొదటి పేజీ తరువాయి

అవధూత దత్తపీఠం వద్ద వాటర్ ట్యాంక్ మరమ్మతులు చేస్తుండగా.. ప్రమాదవశాత్తూ కాలుజారి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు తమిళనాడులోని తిరుపత్తూర్ వనియంబాడికి చెందిన మణికంఠన్ (35)గా గుర్తించారు. ఘటనపై తిరుమల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 'నీట్'పై ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నతస్థాయి సమీక్ష

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: మళ్లీ నిర్వహించనున్న నీట్-యూజీ పరీక్షపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కట్టుదిట్టమైన భద్రత, ప్రొటోకాల్‌తో పరీక్షను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో సమగ్రత, పారదర్శకత అవసరాన్ని గుర్తుచేశారు. గత పరీక్షలో గుర్తించిన లోపాలను పరిష్కరించాలన్నారు. నీట్ పరీక్షపై కలెక్టర్లు, ఎస్పీలతో సమన్వయ సమావేశాలు జరపాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అప్రమత్తత, భద్రతపై రాజీపడొద్దన్నారు.
నీట్ ప్రశ్నపత్రం లీక్‌పై సీబీఐ విచారణ జరుగుతోందని..ఈ కేసుతో సంబంధం ఉన్న పలువురిని ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారని కేంద్రమంత్రి పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు నష్టపోకూడదనే పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండేలా చూడటమే మొదటి లక్ష్యమన్నారు. 2026 నీట్ పేపర్ లీక్ కావడంతో మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేసి, మళ్లీ జూన్ 21న ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే.

# ఆ పిటిషన్లను విచారిస్తాం: సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: దక్షిణాదిలోని 3 రాష్ట్రాలు, ఓ కేంద్ర పాలిత ప్రాంతంలో హిందూ దేవాలయాలపై రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ చెల్లుబాటు అంశంలో దాఖలైన పిటిషన్లను విచారణకు స్వీకరిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. గతంలో దాఖలైన ఈ పిటిషన్ల విషయంలో హైకోర్టులనే ఆశ్రయించాలని ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించుకుంది. గతేడాది ఏప్రిల్‌లో ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంటున్నట్లు జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం ప్రకటించింది.
ఏపీ, తెలంగాణ, తమిళనాడుతో పాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో హిందూ దేవాలయాలు, మతపరమైన దానాల నిర్వహణను నియంత్రించే పలు చట్టాల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ గతంలో సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. కమిషనర్లకు అధికారాలు, ట్రస్టీల నియామకం, ఆలయ ఖాతాల ఆడిట్, మిగులు నిధుల వినియోగం, ఆలయ ఆస్తుల అన్యాక్రాంతం, హిందూ మత సంస్థలపై రాష్ట్ర పర్యవేక్షణ వంటి అంశాలను సవాల్ చేస్తూ ఈ పిటిషన్లు దాఖలయ్యాయి.

# ఏసీబీ అదుపులో జలమండలి జీఎం కుమార్



హైదరాబాద్: ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో జలమండలి జీఎం కుమార్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనకు సంబంధించి భారీగా ఆస్తులు గుర్తించారు. కుమార్ నివాసంతోపాటు మరో 8 చోట్ల ఏసీబీ దాడులు చేసింది. నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో 18 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హైదరాబాద్‌లో 6 ప్లాట్లు, 3 ఫ్లాట్లు, ఓ ఇంటి పత్రాలు, రూ.1.10 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు.
కుమార్ నివాసంలో 2.1 కిలోల బంగారం, 9.2 కిలోల వెండి వస్తువులు గుర్తించారు. ఓ కారు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఆస్తుల విలువ దాదాపు రూ.5.88 కోట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. మార్కెట్ విలువ మరింత ఎక్కువగా ఉండే అవకాశముంది. కుమార్‌పై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఏసీబీ.. అదనపు ఆస్తులపై విచారణ కొనసాగుతోందని తెలిపింది.

# చివరి గింజ వరకు కొంటాం రైతులు ఎవరు అధైర్య పడొద్దు

- ఈ నెలాఖరి వరకు వడ్ల కొనుగోలు పూర్తి చేస్తాం
- రైతులకు ఎమ్మెల్యే కుంభం బరోసా

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
భూదాన్ పోచంపల్లి మరియు బీబీనగర్ మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలని ఆకస్మిక తనిఖీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామంలోని ఇంద్రాకిలాద్రి రైస్ మిల్లును ఈ రోజు భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం జూలూరు ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు బీబీనగర్ మండలం రుద్రవెల్లి ప్యాక్స్ (పిఎసిఎస్) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ,రైతులకు అందుతున్న సౌకర్యాలు,ధాన్యం తరలింపు పరిస్థితులను సంబంధిత అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం కేంద్రాల వద్ద ఉన్న రైతులతో ఎమ్మెల్యే మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే రైస్ మిల్లర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని,కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు పాల్పడవద్దని హెచ్చరించారు.అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలను వినియోగించి ధాన్యం నిల్వ ప్రక్రియ చేపట్టాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ప్రతి రైస్ మిల్లు, ఐకేపీ (ఐకెపి),ప్యాక్స్ (పిఎసిఎస్) ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ రైతులకు ఎలాంటి



ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.హమాలీలు, లారీల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుని, ధాన్యం తరలింపు ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు.కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా,వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.రైతులకు ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.అనంతరం జూలూరు రైతు వేదికలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాత పార్టీ అని,గత రెండేళ్లుగా ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహిస్తోందని తెలిపారు.అక్కడక్కడ ఎదురవుతున్న సమస్యలను అన్ని శాఖల సమన్వయంతో పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగానే ధాన్యం ఎగుమతి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు.భారతీయ జనతా పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.అనంతరం బీబీనగర్ మండలం రుద్రవెల్లిలో మాట్లాడుతూ...ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరిగిన సమీక్షా సమావేశంలో మూసి పరివాహక ప్రాంతాల్లో 30 వేల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ కోటా పెంచాలని కోరగా ప్రభుత్వం వెంటనే స్పందించి మంజూరు చేసిందని తెలిపారు.ఈ



నెలాఖరులోగా వడ్ల కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.మూసి పరివాహక ప్రాంతంలో ఎకరానికి 80 బస్తాల ట్యాబ్ పరిమితిని ఎమ్మెల్యే చొరవతో 100 బస్తాలకు పెంచడం జరిగిందని తెలిపారు.అందుబాటులో ఉన్న ఫంక్షన్ హాల్స్‌ను కూడా అవసరమైతే ధాన్యం నిల్వ కోసం వినియోగించాలని అధికారులకు సూచించారు.జూలూరు--రుద్రవెల్లి బ్రిడ్జి నిర్మాణ పనులు రూ.18.5 కోట్లతో ప్రారంభం కానున్నాయని తెలియజేశారు.తాలు శాతం అధికంగా ఉన్న ప్రాంతాల్లో రైతులు,మిల్లర్లు పరస్పర సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.రైతులు ఎవరూ అధైర్యపడవద్దని ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తోంది.రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్,ఆర్డిఓ,సివిల్ సప్లై,మార్కెటింగ్ శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పొట్టోల్ల శ్యామ్ గౌడ్,భూదాన్ పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేష్,జూలూరు పిఎసిఎస్ చైర్మన్ అందెల లింగం యాదవ్,బీబీనగర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి,బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,ఆశోక్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ కూలీల హక్కులను కాపాడాలి





- ఉపాధి హామీ పథకాన్ని కాపాడాలి: కర్రె లక్ష్మణ్

**ఎల్కతుర్తి, మే 19:(జనసముద్రం)**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించి గ్రామీణ పేదల ఉపాధిని కాపాడాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బీకేఎంయూ) జిల్లా కార్యదర్శి కర్రె లక్ష్మణ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో మార్పులు తీసుకువచ్చి పేదల జీవనోపాధిని దెబ్బతీయొద్దని ఆయన హెచ్చరించారు.మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పిస్తున్న ఈ పథకం పేదలకు ఆర్థిక భరోసాగా నిలుస్తోందన్నారు. కొత్త విధానాల వల్ల పేదలకు పని దొరకని పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కూలీలకు గిట్టుబాటు అయ్యే విధంగా వేతనాలు చెల్లించాలని కోరారు. పని చేసే ప్రాంతాల్లో తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న కూలీల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పని కోరిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు మునిగాల భిక్షపతి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదునూరి వెంకటరాజం, రాష్ట్ర సమితి సభ్యుడు మద్దెల ఎల్లేష్, జిల్లా ఉపాధ్యక్షుడు బొట్టు భిక్షపతి, జిల్లా నాయకురాలు జూకంటి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# తంగెడ మహేందర్, గొల్లె మహేందర్‌లను పరామర్శించిన వినోద్ కుమార్





**ఎల్కతుర్తి, మే 19:(జనసముద్రం)**
ఇటీవల ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగిన కారు ప్రమాదంలో గాయపడిన ఎల్కతుర్తి మండల మాజీ ఎంపీపీ తంగడ శాలిని భర్త, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగడ మహేందర్‌ను కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయిన్పల్లి వినోద్ కుమార్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ఎల్కతుర్తి మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు, ఎల్కతుర్తి మాజీ సర్పంచ్ గొల్లె మాధవి భర్త, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గొల్లె మహేందర్‌ను కూడా వినోద్ కుమార్ పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, సొసైటీ బ్యాంకు చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్ రెడ్డి, సెంట్రల్ రైల్వే బోర్డు మాజీ మెంబర్ వెల్తూరి స్వామి, మాజీ ఎంపీటీసీ కడారి రాజు, సూరారం గ్రామ సర్పంచ్ నీల కొమురయ్య, జిలుగుల మాజీ ఎంపీటీసీ వేముల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కుర్ర సాంబమూర్తి గౌడ్, ఎర్రబెల్లి సంపత్ రావు, బీఆర్ఎస్ గ్రామ సీనియర్ నాయకుడు వేముల సమ్మయ్య, జగన్నాథపూర్ బీఆర్ఎస్ నాయకుడు పెంద్యాల సుదర్శన్‌తో పాటు పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తీదేడు భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి బారీగా విరాళాలు

**చింతపల్లి, మే 19 (జన సముద్రం న్యూస్ ప్రతినిధి):**
చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దక్షిణ మండపం నిర్మాణానికి గ్రామ ప్రజలు, యువత స్వచ్ఛందంగా ముందుకు వస్తూ పెద్ద ఎత్తున విరాళాలు అందిస్తున్నారు. ఆలయ నిర్మాణ కమిటీకి విరాళాలు అందజేయడంపై తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. దాతలందరికీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు లభించాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా తీదేడు గ్రామానికి చెందిన మద్రు జయసుధ -- సురేందర్ రావు ఆలయ దక్షిణ మండప నిర్మాణ పనుల నిమిత్తం రూ. 1,00,116/- (ఒక లక్ష నూట పదహారు రూపాయలు) భారీ





విరాళాన్ని సర్పంచ్ కి అందజేశారు. అదేవిధంగా తీదేడు బిసి కాలనీ చెందిన యూత్ తమ గ్రూప్ ఆధ్వర్యంలో రూ. 20,116/- (ఇరవై వేల నూట పదహారు రూపాయలు) విరాళంగా సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... స్వామి వారి ఆలయ అభివృద్ధికి గ్రామ ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా, ఐక్యంగా ముందుకు రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించి దక్షిణ మండప నిర్మాణాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ విరాళాల అందజేత కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణారావు, ఉలుపాల శేఖర్ రెడ్డి, సోనగంటి గోవర్ధనాచారి, పి.ఏ.సి.యస్ (గ్రాూజూ) డైరెక్టర్ తిరుమణి పాపయ్య పాల్గొని దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిమర్ల శ్రీను యాదవ్, బొడ్డు యాదగిరి, బెక్కం సైదులు, శివర్ల ప్రవీణ్, బెక్కం సాయి కుమార్, మొరుపోజు రాజు, మునగాల రవి, మునగాల లక్ష్మణ్, ఐతమోని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు ప్రభుత్వమే: ఎర్రోళ్ల చైతన్య

- యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి

**ఎల్కతుర్తి, మే 19(జనసముద్రం)**
హుస్నాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ రైతు ప్రభుత్వమేనని, రైతుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తోందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చిందని ఆయన విమర్శించారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో వడ్ల కొనుగోలు విషయంలో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.రైతుల సమస్యలను పట్టించుకోని మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు, ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్‌పై విమర్శలు చేయడం సరికాదన్నారు.వర్షాకాలంలో తడిసిన ధాన్యాన్ని రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వ



మద్దతు ధరకు మూడు రోజుల్లో మిల్లులకు తరలించేలా రాష్ట్ర వ్యవసాయ అధికారులను హుస్నాబాద్ మార్కెట్‌కు రప్పించి రైతులకు న్యాయం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ సేవలను గుర్తు చేశారు.ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మిల్లర్లు, జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ, రవాణా శాఖ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలను ఆయన వివరించారు. తేమ శాతం, తాలు పేరుతో క్వింటాల్‌కు 5 నుంచి 6 కిలోల వరకు కోతలు విధించారని ఆరోపించారు. గన్నీ సంచుల కొరత, రవాణా సమస్యల వల్ల ధాన్యం తరలింపులో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతుల లేమితో అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. ధాన్యం విక్రయించేందుకు రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండాల్సి వచ్చిందన్నారు.రైతుల కోసం పనిచేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌పై చేసిన వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు వెంటనే వెనక్కి తీసుకుని రైతులకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మరియు రైతుల తరపున డిమాండ్ చేస్తున్నామని ఎర్రోళ్ల చైతన్య తెలిపారు.

# మేడ్చల్ నియోజకవర్గంలో చెరువుల సుందరీకరణకు సహకరించాలి

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసిన వజ్రెష్ యాదవ్,మాజీ మేయర్ అజయ్ యాదవ్

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**
మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని చెరువుల సుందరీకరణ మరియు పరిరక్షణ కోసం సహకరించాలని కోరుతూ మంగళవారం రోజున హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ను మేడ్చల్ మల్కాజ్ గిరి డీసీసీ అధ్యక్షుడు,మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ కోరారు.ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ లోని రా చెరువు,పీర్జాదిగూడ లోని పెద్ద చెరువులను పూర్తి స్థాయిలో బండ్ గా తీర్చదిద్దాలని కోరారు.అదే విధంగా చెంగిచెర్ల చింతల చెరువును సుందరీకరించి కలుషిత జలాలు చెరువులో కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.హైడ్రా కమిషనర్ ను



కలిసిన వారిలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకుర అజయ్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం బీ బ్లాక్ ప్రదాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిపేట శ్రీనివాస్ యాదవ్,తుంగతర్తి రవి,మాజీ కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్,అర్టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 2002 సం,, లో ఓటు హక్కు ఉన్నవారు, ఇప్పటి వాటర్ జాబితాలోతమ పేర్లు ఉన్నది లేనిది. సరిచూసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ తెలిపారు.



**జన సముద్రం న్యూస్ మే 19 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**
భద్రాచలం సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు 2002 సంవత్సరంలో ఓటు హక్కు ఉన్నవారు ఇప్పటి ఓటరు జాబితాలో సర్ మ్యాపింగ్ ద్వారా తమ పేర్లు ఓటర్ జాబితాలో ఉన్నది లేనిది సరిచూసుకోవాలని ఐటీడీఏ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ అన్నారు.

మంగళవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఐటీడీఏ లోని వివిధ శాఖల అధికారులు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి



సూచనల మేరకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి కొన్ని సూచనలు ఇస్తూ 2002 సంవత్సరంలో ఓటర్ జాబితాలో తమ పేర్లు ఉన్నది లేనిది సరిచూసుకొవాలని లేనియెడల సంబంధిత ఆధారాలు చూపించి ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. తమ పేర్లతో పాటు తమ కుటుంబ సభ్యుల పేర్లు మరియు మీ చుట్టుపక్కల ఉన్న ఓటర్లకు తెలియజేసి మ్యాపింగ్ ప్రక్రియ చేయించే విధంగా చూడాలని అన్నారు. ప్రస్తుతం భద్రాచలంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ సవరణ ప్రారంభిస్తున్నారని, ఆ సమయంలో బిఎల్వోలు వారి పరిధిలోని వార్డులలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించి ఎన్మరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరిస్తున్నారని ఆయన అన్నారు. అలాగే ఓటర్ జాబితాలో పేర్లు నమోదు విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే అధికారులు దృష్టికి తీసుకొని వస్తే మీ సందేహాలను నివృత్తి చేసి తప్పనిసరిగా ఓటరు జాబితాలో రెవెన్యూ అధికారులు పేర్లు నమోదు అయ్యేవిధంగా సహకరిస్తారని ఆయన తెలుపుతూ ప్రతి ఒక్కరు సర్ మాపింగ్ ప్రక్రియలో ఓటు నమోదు చేసుకునే విధంగా రెవెన్యూ అధికారులకు సహకరించాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, గురుకులం ఆర్ సి ఓ అరుణకుమారి, ఎస్ డి సి ఆనంద్ కుమార్, పి వి టి జి అధికారి గన్యా, ఎల్ టి ఆర్ డి టి మణిధర్, డి టి ఆర్ వో ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, మేనేజర్ ఆదినారాయణ మరియు ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్‌లో సైకో వీరంగం

- కత్తితో ఎయిమ్స్ నర్సింగ్ అధికారిపై దాడి
- అప్రమత్తమైన స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగింత

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల కేంద్రంలో మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.మండల కేంద్రంలోని పోచంపల్లి రోడ్డు చౌరస్తా వద్ద ఓ సైకో వ్యక్తి కత్తితో వీరంగం సృష్టించి ప్రజలను భయాందోళనలకు గురిచేశాడు.అటుగా వెళ్తున్న ఎయిమ్స్ నర్సింగ్ అధికారిపై ఒక్కసారిగా కత్తితో దాడికి పాల్పడటంతో స్థానికంగా కలకలం రేగింది.స్థానికుల వివరాల ప్రకారం,అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తి అకస్మాత్తుగా చేతిలో ఉన్న కత్తితో ఎయిమ్స్‌కు చెందిన నర్సింగ్ అధికారిపై దాడి చేశాడు.ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై దుండగుడిని అడ్డుకొని పట్టుకున్నారు.అనంతరం అతడికి దేహశుద్ధి చేసి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.దాడిలో గాయపడిన నర్సింగ్ అధికారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది.ప్రస్తుతం బాధితురాలి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.



# ధాన్యం కొనుగోలు పారదర్శకంగా చేపట్టాలి,

●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 19, 2026:**





రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల, షెట్ పల్లి, కుందారం, గంగిపల్లి గ్రామపంచాయతీలను పర్యటించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి హామీ, పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. టేకుమట్లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా అవసరమైన లారీలను వెంటనే సమకూర్చాలని సంబంధిత రవాణా కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని, చెత్త సేకరణ సమయానికి నిర్వహించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి నిర్దేశిత విస్తీర్ణంలో ఇంటి నిర్మాణ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని, ఆ దిశగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. షెట్‌పల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, హమాలీలు, లారీల సమన్వయంతో ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు కుందారం గ్రామంలోని ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి కార్మికులతో మాట్లాడారు. పనులు నాణ్యతతో చేపట్టడంతో పాటు కార్మికులకు సమయానికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక మహిళ తన భర్త మరణించడంతో ఉపాధి హామీ పథకం కూలి డబ్బులు బ్యాంక్ ఖాతాలో నిలిచిపోయాయని, ఇప్పించాలని కోరగా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి బాపు లను ఆదేశించారు. గంగిపల్లి గ్రామపంచాయతీని సందర్శించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. గ్రామంలో అంతర్గత రహదారులు, మురుగు కాలువల శుభ్రత, చెత్త సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు. చేశారుఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ధర్మారాణి, ఏపీఎం సంతోష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు,

●క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు విస్తృతంగా పర్యటించి కొనుగోళ్లలో వేగం పెంచాలి,

●నరసింహులపేట, చిన్నగూడూరు మండలాలలో విస్తృతంగా పర్యటించిన :: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 19**





మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, నరసింహులపేట, చిన్న గూడూరు మండలాలలో కలెక్టర్ ఆకస్మిక విస్తృత పర్యటనలు చేశారు,
ఈ సందర్భంగా మండల కేంద్రంలో మక్కజొన్న, ధాన్యం,
పెద్దనాగారం, వసురుతండలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్వయంగా తనిఖీ చేశారు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కేంద్రంలో సిబ్బంది నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తూ రికార్డులను సరిగా మెయింటైన్ చేయడం లేదనీ, ఇప్పటివరకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు, గన్ని సంచుల పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిఓ, అగ్రికల్చర్ అధికారులపై కఠిన చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, జిల్లావ్యాప్తంగా అన్ని మక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ రవాణా తదితర అంశాలలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే హెచ్చరించడం జరిగిందని అయినా కొన్నిచోట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని అట్టి వారిని గుర్తించి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దాన్యం మ్యాచ్యుర్ వచ్చిన తర్వాతనే కూపన్ల ద్వారా కేటాయించాలని సూచించారు, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని, హమాలీలను అధికంగా అందుబాటులో ఉంచుకోవాలని లోడింగ్,అన్లోడింగ్ విషయంలో వేగంగా ముందుకు సాగాలని సూచించారు, ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి రమేష్, మేనేజర్ నరసింహారావు, స్థానిక ఎంపీడీవో ఎమ్మార్వో తదితరులు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి,

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 19, 2026:**





వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం సబ్బపల్లి లోని గోదాము, నస్పూర్ మండల కేంద్రంలోని గోదాము, లక్షెట్టిపేట మండలం గుల్లకోట లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, వెంకట్రావుపేట లోని గోదాము, లక్ష్మీపూర్ లలో గల రైస్ మిల్లులను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, దండేపల్లి మండలం కన్నేపల్లిలో గల రైస్ మిల్లును మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, తరలింపు ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. రైస్ మిల్లుల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలనుండి వచ్చిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, ఇందుకు అవసరమైన హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో త్వరగా సాధించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. లారీల యజమానులు ధాన్యం తరలింపులో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని, తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పకడ్బందీగా మక్కజొన్నలు, ధాన్యం కొనుగోళ్లు,తరలింపు,

●జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 19**



మహబూబాబాద్ జిల్లాలో
మక్కజొన్నలు 82వేల 363.900 మెట్రిక్ టన్నులు, 16 లక్షల 47వేల 278 బస్తాల తరలింపు,
ధాన్యం 89వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు, 73 వేల మెట్రిక్ టన్నుల తరలింపు,
స్వయంగా పర్యటిస్తూ ప్రత్యేక అధికారులకు సూచనలు జారీ చేస్తూ నిరంతరం రైతులకు అందుబాటులో జిల్లా కలెక్టర్, యంత్రాంగం
రైతులకు ఇబ్బందులు కలిగిస్తే విధులలో తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటాం,
జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,
ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ క్షేత్రస్థాయిలో కలెక్టర్ నుంచి కిందిస్థాయి అధికారి వరకు ఆకస్మికంగా పర్యటనల ద్వారా రికార్డు స్థాయిలో జిల్లాలో మక్కజొన్నలు, ధాన్యం కొనుగోళ్ల విషయంలో పక్కా ప్రణాళిక అమలు చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకొని గత వారం రోజుల్లో 13 వేల 434 మంది రైతుల (214) కేంద్రాల నుండి 97 వేల 246 మెట్రిక్ టన్నుల ధాన్యంకు గాను 89వేల టన్నుల ధాన్యాన్ని సేకరించి,73 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులు, గోదాములకు తరలించడం జరిగింది.
ప్రాథమిక సహకార సొసైటీ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, మెప్మాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రక్రియను పూర్తిగా ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం పర్యవేక్షిస్తూ అధిక హమాలీలను, లారీలను, ట్రాక్టర్స్, ఏర్పాటుచేసి పరిసర ప్రాంతాలలో ఉన్న మిల్లులు గోదాములలోకి తరలించడం కోసం జిల్లా యంత్రాంగం తో పాటు పోలీస్ యంత్రాంగం ప్రత్యేకంగా కృషి చేసిందని, ప్రతి కేంద్రంలో అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, టెంట్ లు, చేర్లు వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచుతూ, రవాణా చేయు సందర్భములలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ విధంగా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు,మక్కజొన్నలు జిల్లా లక్ష్యం 1 లక్ష, 37వేల 910 మెట్రిక్ టన్నులు కాగా ఇప్పటివరకు 82 వేల 363 .900 మెట్రిక్ టన్నుల మక్కజొన్నలు 16వేల 059 మంది రైతుల నుండి 16 లక్షల 47 వేల 278 మక్కల బ్యాగులను ఊహించని విధంగా రికార్డు స్థాయిలో కొనుగోలను చేసి తరలించడం జరిగింది, రైతులకు ఇబ్బందులు లేకుండా జిల్లా లో మార్కెడ్, సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అటు సెంటర్ నిర్వాహకులు ఇటు అధికారుల తో సమన్వయపరుస్తూ కొనుగోళ్లలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.
రానున్న వారం రోజుల్లో పూర్తిస్థాయిలో మక్క జొన్న, ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం పూర్తి చేయుటకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు.

# రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా

●సీనియర్ సామాజిక ఉద్యమకారుడు గూగులోత్ కిషన్ నాయక్...

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 19**



హైదరాబాద్ లోని మూసా రాంబాగ్ రెవెన్యూ భవన్లో కార్యాలయంలో అసోసియేషన్ కన్వీనర్ కోవిడ చంద్రమౌళి అధ్యక్షతన సర్వ సభ్యుల సమావేశంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ రాష్ట్ర కమిటీలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ సామాజిక ఉద్యమకారుడు గుగులోత్ కిషన్ ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా కోవిడ చంద్రమౌళి
రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొంపెల్లి బిక్షపతి గౌరవ అధ్యక్షుడిగా కందుకూరి దేవదాస్ తోపాటు వివిధ జిల్లాల నుండి రాష్ట్ర కమిటీలోకి తీసుకున్నారు..
2024 మార్చి నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు..
ఇప్పటివరకు 2024 నుండి 25 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ పొందారు మొత్తం
వారికి తక్షణమే అందవలసిన బకాయిలను రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాలి లేకపోతే ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు....

# మే 20న దేశవ్యాప్తంగా కెమిస్టులు, డ్రగ్జిస్టుల సమ్మె మెడికల్ షాపులు బంద్

●మల్కాజిగిరి మరియు ఈసీయోల్ కెమిస్టులు ఌ డ్రగ్గిస్టుల సంఘం మద్దతు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మే 19**



దేశవ్యాప్తంగా ఔషధ వ్యాపారులకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోరుతూ భారతదేశంలోని కెమిస్టులు, డ్రగ్జిస్టులు మే 20న ఒకరోజు సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో, మల్కాజిగిరి మరియు ఈసియోల్ కెమిస్టులు ఌ డ్రగ్గిస్టుల సంఘం పూర్తి మద్దతు ప్రకటించింది.
ఈ సమ్మెలో భాగంగా మల్కాజిగిరి, ఈసియోల్ పరిధిలోని మెడికల్ షాపులు స్వచ్ఛందంగా మూసివేయనున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఆన్‌లైన్‌లో అనధికారికంగా మందుల విక్రయం, చిన్న వ్యాపారులపై పెరుగుతున్న ఆర్థిక భారం, డ్రగ్ లైసెన్స్ సమస్యలు, వ్యాపార రక్షణ వంటి ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నిరసన చేపడుతున్నట్లు వెల్లడించారు.ప్రజలు అత్యవసర మందులను ముందుగానే కొనుగోలు చేసుకోవాలని, సమ్మెకు సహకరించాలని సంఘం విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మరియు ఈసియోల్ ప్రాంతాల కెమిస్టులు, డ్రగ్జిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు తెలిపారు.

# ఎల్లమ్మ పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**





భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఎల్లమ్మ తల్లి పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పొట్టోల శ్యామ్ గౌడ్,బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,భువనగిరి మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్,బీబీనగర్ మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు వాకిటి అనంతరెడ్డి,ఫకీర్ కొండల్ రెడ్డి,భువనగిరి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

●వాల్ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా కార్యదర్శి చేల్లం పాండురంగారావు పిలుపు




**చింతపల్లి, మే 19 :(జనసముద్రం న్యూస్ ప్రతినిధి)**

తెలంగాణ ప్రజానాట్యమండలి నాలుగవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం నల్గొండ జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు పిలుపునిచ్చారు. చింతపల్లి మండల పరిధిలోని గోడుకొండ్ల వీటి నగర్‌లో మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పాండురంగారావు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను వైవిధ్యమైన కళారూపాల ద్వారా సమాజానికి చేరవేస్తూ, సాంస్కృతిక ఉద్యమాలకు తెలంగాణ ప్రజానాట్యమండలి దిశా నిర్దేశం చేస్తోందని కొనియాడారు. కళాకారులు కేవలం ప్రదర్శనలకే పరిమితం కాకుండా సమాజ మార్పుకు వారధులుగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజల పక్షాన నిలిచే కళా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందన్నారు.ఈనెల 25 26వ తేదీలలో హైదరాబాద్ హిమాయత్ నగర్ లో జరిగే రాష్ట్ర మహాసభలకు కళాకారులు ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా నల్లగొండ పట్టణంలో ఈనెల 22న జరిగే తెలంగాణ ప్రజానాట్యమండలి నాలుగవ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాస మంజుల భాస్కర్, ఉప సర్పంచ్ మహమ్మద్ ఖలీల్, వార్డు మెంబర్ సైదులు పాల్గొన్నారు.

# నీ అరచేతిలో రక్షణ కవచమే శక్తి ఆప్ నీ నేస్తం.

- సురక్షిత సమాజ నిర్మాణంలో మహిళలు.
- మహిళల హక్కులు తెలుసుకొనేలా భాగస్వాములు కావాలి.
- మహిళల భద్రతే ప్రభుత్వ లక్ష్యం.
- మహిళలు, -బాలికలకు రక్షణపై, శ్రీ రక్ష పోర్టల్, శక్తి టీం సేవలపై అవగాహన.
- శక్తి' కార్యక్రమం విజయవంతం చేసిన మహిళలుకు కృతజ్ఞతలు.

**కుందుర్పి,మే 19 ,జన సముద్రం న్యూస్ :**

సమాజంలో మహిళలుకు బాలికలకు రక్షణ భద్రత కల్పించడం కోసం , ముఖ్యంగా మహిళలకు చట్టాలపై ధైర్యం పెంచేందుకే ఈసదస్సును నిర్వహించామని కళ్యాణదుర్గం డిఎస్పి, రవిబాబు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక ఆర్డిటి ఫంక్షన్ హాల్ లో కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు ఆధ్వర్యంలో మహిళలకు, బాలికలకు భద్రత రక్షణ పైన విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ,జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమం చేపట్టమన్నారు. మహిళలు, బాలికలకు రక్షణ, భద్రతపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 'శక్తి'



కార్యక్రమంలో ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. సమాజంలో మహిళలు మీ అరచేతిలోనే రచన కవచం చరవాణి కలదని, ఈ శక్తి ఆప్లో మీరు ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకుని సద్వినియోగం చేసుకుంటే మీ నేస్తంలా శక్తి యాప్ మహిళలుకు దోహదపడుతుందని వ్యాఖ్యానించారు. గ్రామీణ మహిళల్లో ధైర్యం పెంపొందించేందుకు స్వీయ రక్షణ భావన ను పెంపొందించడానికి చట్టాలపైన మహిళలను అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశమని వివరించారు. రక్షణ వ్యవస్థలు : శ్రీ రక్ష పోర్టల్ శక్తి టీం సేవలు మరియు పోలీస్ స్టేషన్లో లభించే అత్యవసర సేవలు వినియోగం పైన నిశితంగా వివరించారు . నేరాల పైన అప్రమత్తత: గృహహింస మహిళలపై వేధింపులు బాల్యవివాహాలు సైబర్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను మహిళలకు సూచించారు. సాంకేతిక భద్రత: అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్లు పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. అదేవిధంగా బ్యాంకు వివరాలను వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికి పంచుకోకూడదని తెలియజేశారు. చట్టపరమైన హక్కులు: ఫోక్స చట్టం, మహిళల ఆస్తి హక్కుల పైన మహిళలకు కనీస అవగాహన ఉండాలని పేర్కొన్నారు. మహిళలకు పోలీస్ శాఖ చేసిన సూచనలు : మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న భయపడకుండా వెంటనే స్థానిక పోలీసులను సంప్రదించాలని కోరారు. చట్టం మీకు పూర్తిగా రక్షణ కల్పిస్తుందని కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు మహిళలకు భరోసా ఇచ్చారు. మహిళలు ఎక్కడైనా చేస్తున్న ప్రయాణాల్లో కొత్త ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాలని ఆకాంక్షించారు. మహిళలు ఎవరైనా వేధింపులు ఎదురైనప్పుడు వెంటనే అలాంటి వారి పట్ల



పి,ఎస్ లో ఫిర్యాదు చేయాలని కోరారు. సురక్షిత సమాజ నిర్మాణంలో మహిళలు తమ హక్కులను తెలుసుకొని భాగస్వాములు కావాలని ఆయన మహిళలకు పిలుపునిచ్చారు. అత్యవసర సాయం కోసం: అనంతపురం జిల్లా పోలీస్ శాఖ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది అని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ క్రింద మార్గాల ద్వారా సంప్రదించాలని, అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్, 1100లేదా,112 నంబర్లను సంప్రదించాలని కోరారు. సంబంధిత పోలీస్ స్టేషన్ ఆశ్రయిస్తే స్థానిక పోలీసులు రక్షణ కల్పిస్తారని పేర్కొన్నారు.ఆపద సమయంలో మహిళలు వెంటనే పోలీసుల సహాయం పొందేందుకు రూపొందించిన శక్తి యాప్ను ప్రతి ఒక్కరూ తమ మొబైల్లో డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. మహిళా రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై అవగాహన కల్పించి మహిళలు ను జన జాగృతి చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళలు బాలికలు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం రూరల్ సీఐ, నీలకంటేశ్వర, కుందుర్పి ఎస్ఐ ,జి, మహేష్, కంబదూర్ ఎస్సై, లోకేష్, సెట్టూరు ఎస్సై సుమన్, బ్రహ్మసముద్రం ఎస్ఐ, సాయికుమార్, శక్తి యాప్, హెడ్ కానిస్టేబుల్ ,హక్కులన్న ,స్థానిక మండల వైద్యాధికారి తరుణ్ మండల విద్యాశాఖ అధికారులు, లక్ష్మీదేవి, తిప్పేస్వామి, పాత్రికేయులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఐసిడిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మహిళలు, బాలికల నుంచి విశేష స్పందన లభించిందని చెప్పారు. పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలకు డీఎస్పీ రవిబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రంతో పోలిస్తే నెల్లూరు జిల్లా పనితీరు మెరుగ్గా ఉంది

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను ప్రత్యేకంగా అభినందించిన సీఎం
- శాఖల వారీగా సమీక్షలో అధికారులను అభినందించిన సీఎం చంద్రబాబు
- తుమ్మలపెంట గ్రామంలో జరిగిన మత్స్యకార సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**నెల్లూరు, మే 19, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ శాఖల వారీగా సమీక్షిస్తూ, నెల్లూరు జిల్లా పలు విభాగాల్లో రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించిందని వెల్లడించారు.జిల్లాలో ప్రభుత్వ శాఖల పనితీరుపై ప్రజలు అధిక శాతం సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ హిమాన్షు శుక్లా ను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. తమ శాఖల పరిధిలో ఉత్తమ ఫలితాలు సాధించిన అధికారులను ప్రజల సమక్షంలో అభినందించారు.ఇరిగేషన్ శాఖ పనితీరు రాష్ట్రంతో పోలిస్తే మెరుగ్గా ఉందని పేర్కొంటూ జిల్లా



ఇరిగేషన్ అధికారులను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఫైర్ శాఖ అధికారులు సమర్థంగా పనిచేస్తున్నారని కొనియాడారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సంస్థల నిర్వహణ, విద్యార్థుల సంక్షేమం విషయంలో అధికారులు మంచి పనితీరు కనబరుస్తున్నారని సీఎం ప్రశంసించారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సేవలందించడంలో బాగా పనిచేస్తున్నారని, యూరియా కొరత లేకుండా రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందించారని సీఎం అభినందించారు. తాగునీటి సరఫరా వ్యవస్థ కూడా జిల్లాలో బాగుందని పేర్కొన్నారు. ధాన్యం సేకరణలో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు.అంగన్వాడీ ఉద్యోగులు గ్రామీణ స్థాయిలో మహిళలు, చిన్నారులకు అందిస్తున్న సేవలను సీఎం ప్రశంసించారు. వీధి దీపాల నిర్వహణలో అధికారులు, కాలేజీ యాజమాన్యాలు, బీసీ హాస్టల్స్ అధికారులు, ఆర్టీవో అధికారులు కూడా మెరుగైన పనితీరు కనబరుస్తున్నారని సీఎం పేర్కొన్నారు.సామాజిక పింఛన్ల పంపిణీలో రాష్ట్రంలోనే అత్యధికంగా 91 శాతం ప్రజలు జిల్లాలో సంతృప్తి వ్యక్తం చేశారని, మెరుగైన సేవలు అందిస్తున్న డిఆర్డిఏ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.సీఎం రిలీఫ్ ఫండ్ అందించడంలో రాష్ట్రంలోనే నెల్లూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం విశేషమని సీఎం తెలిపారు. అలాగే మిడ్ డే మీల్స్ అమలులో కూడా జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. స్వర్ణ గ్రామం -- స్వర్ణ వార్డు కార్యక్రమం అమలు సంతృప్తికరంగా ఉందని పేర్కొన్నారు. దేవాలయాలకు తాగునీరు అందించే విషయంలో రాష్ట్ర సగటుతో పోలిస్తే 3 శాతం తక్కువగా ఉందని సీఎం సూచించారు. ఈ అంశంలో అధికారులు మరింత దృష్టి పెట్టాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు కూడా సంతృప్తికరంగా ఉందని సీఎం పేర్కొన్నారు. రీ సర్వే, ఎఫ్ లైన్ సర్వేలో రాష్ట్రంతో పోలిస్తే జిల్లా ముందంజలో ఉందన్నారు. పాఠశాల విద్యలో నెల్లూరు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. దీపం పథకం అమలులో కూడా జిల్లా మెరుగైన ఫలితాలు సాధిస్తోందని తెలిపారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణను కూడా మరింత మెరుగుపరచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తుందని, ఇదే స్ఫూర్తితో అధికారులు 90 శాతం ప్రజలు సంతృప్తి చెందేలా పనిచేయాలని సీఎం సూచించారు. చాలా శాఖల అధికారులు బాగా పనిచేశారని, కొన్ని శాఖలు పనితీరును ఇంకా మెరుగుపరచుకోవాలని సూచించారు.రాష్ట్రంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని బుల్లెట్ స్పీడ్ తో పరుగులు పెట్టిస్తున్నామని, జిల్లా స్థాయిలో అధికార యంత్రాంగం కూడా సమర్థవంతంగా పనిచేసే ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువ చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

# కావలి అభివృద్ధికి స్వర్ణయుగం ప్రారంభం

- రామాయపట్నం పోర్టు, బీపీసీఎల్, ఇండోసోల్ భారీ పరిశ్రమలతో కావలికి జాతీయ స్థాయి గుర్తింపు
- సీఎం చంద్రబాబు నాయకత్వంలో కావలి నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతోంది
- సంక్షేమ ప్రదాత చంద్రబాబు ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి

**నెల్లూరు, మే 19, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ, తెలుగు వారి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు విచ్చేసిన తుమ్మలపెంట ప్రాంతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. రాష్ట్రంలో గతంలో నెలకొన్న రాక్షస పాలనకు ముగింపు పలికి, ప్రజల సంక్షేమం -- అభివృద్ధి లక్ష్యాలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి పైగా మత్స్యకార కుటుంబాలకు "మత్స్యకారుల సేవ" ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం అభినందనీయమన్నారు. ఈ



వయసులో కూడా ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రతి వర్గం సంక్షేమం కోసం పనిచేస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.

రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం తీసుకుంటున్న చర్యలు చారిత్రాత్మకమని పేర్కొంటూ, 2 కోట్ల మందికి పైగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం మహిళల ఆర్థిక భారం తగ్గించడంతో పాటు కుటుంబ వ్యవస్థకు బలాన్నిచ్చిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, పెద్ద ఎత్తున సామాజిక పింఛన్లు పంపిణీ మొదలైన సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు.

కావలి నియోజకవర్గాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయడంపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారని ఎమ్మెల్యే తెలిపారు. రామాయపట్నం పోర్ట్, బీపీసీఎల్ రిఫైనరీ, దగదర్తి ఎయిర్పోర్ట్, ఇండోసోల్ సోలార్ ప్రాజెక్ట్, ఇఫ్కో కిసాన్ సెజ్ వంటి భారీ ప్రాజెక్టులు కావలి పరిసర ప్రాంతాల రూపురేఖలను పూర్తిగా మార్చనున్నాయని అన్నారు. బీపీసీఎల్ రిఫైనరీ రావడం వల్ల కావలి ప్రాంతం జాతీయ స్థాయి పారిశ్రామిక మ్యాప్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటుందన్నారు. కావలి అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో స్వర్ణ యుగం ప్రారంభమైందని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

కావలి నియోజకవర్గంలోని 24 మత్స్యకార గ్రామాల మత్స్యకారులు తమ గ్రామం నుంచి నేరుగా సముద్రంలోకి వెళ్లేందుకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా మట్టి రోడ్లు నిర్మించాలని, ఇందుకు 6.19 కోట్లు అవసరమవుతాయని, మంజూరు చేయాలని సీఎంకు విన్నవించారు. తీర ప్రాంతంలో రూ.6. 20 కోట్లతో బకింగ్హామ్ కెనాల్ పూడిక తీసి అభివృద్ధి చేస్తే మత్స్యకారులు, రైతులు, స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అలాగే కొండేటి డ్రెయిన్ను రీషెడ్యూల్ చేసి సమగ్ర అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే విజ్ఞప్తులపై సీఎం సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేశారు.

బీపీసీఎల్ ప్రాజెక్ట్ కావలి నియోజకవర్గానికి సీఎం చంద్రబాబు గారు ఇచ్చిన గొప్ప గిఫ్ట్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాబోయే కాలంలో కావలి ప్రాంతం పరిశ్రమలు, ఉపాధి, వాణిజ్యం, మౌలిక వసతుల పరంగా రాష్ట్రంలోనే ఆదర్శ ప్రాంతంగా నిలుస్తుందన్నారు.

కాలజ్ఞాని బ్రహ్మంగారు చెప్పినట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో కావలి పట్టణాన్ని "కనక పట్టణం"గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పునరుద్ఘాటించారు.

# చట్టాలపై మహిళలకు ధైర్యం పెంచేందుకే ఈ సదస్సు..

- ఈ తీర మనది. బోటు మనదే, సముద్రంలో ఏపీ తీరంలో ప్రవేశిస్తే వెంటాడుతాం
- నెల్లూరు జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. మరిన్ని వస్తాయి. పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి చెందుతుంది తుమ్మలపెంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం.
- రాబోయే రోజుల్లో కావలి కనకపట్నం గా పాత పేరు సార్థకమవుతుంది.
- 25 మత్స్యకార గ్రామాలకు కనెక్ట్ చేసే మెటల్ రోడ్ల నిర్మాణాలకు 6.27 కోట్లు మంజూరు చేస్తున్నాం.
- తీర ప్రాంతంలో నాచు సాగు చేసేలా మత్స్యకార మహిళలకు శిక్షణ ఇచ్చేలా కార్యక్రమం ప్రారంభించిన సీఎం
- కావలి సభ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**నెల్లూరు, మే 19, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఈ ప్రాంతంలో 25 మత్స్యకారుల గ్రామాలను కనెక్టు చేస్తూ మెటల్ రోడ్లు వేస్తాం,నార్త్ బకింగ్ హామ్ కెనాల్ డీసిల్టింగ్ కు రూ.6.19 కోట్లను మంజూరు చేస్తున్నాం.ఈ కాలువను ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ గానూ తీర్చిదిద్దుతాం, పశ్చిమ ఆసియాలో యుద్ధ ప్రభావం మనపై కూడా పడింది. ఆయిల్ ధరలు పెరిగాయి. గ్యాస్ కొరత



ఉందిమనం అంతా నా దేశం- నా బాధ్యత అనుకుని పనిచేయాలి.ప్రధాని మోదీ 7 సూత్రాలను మనకు సూచించారు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేయాలి అనవసరపు ప్రయాణాలు తగ్గించుకుందాం. పబ్లిక్ ట్రాన్స్ పోర్టు ను మాత్రమే వినియోగిద్దాంబంగారం కొనుగోలును కూడా వాయిదావేద్దాం. వంటనూనెలు వినియోగం తగ్గించుకుంటే ఆరోగ్యానికి కూడా మంచిది

టూరిజం కోసం విదేశీ ప్రయాణాలు తగ్గించుకుందాం. మన దేశంలోనే పర్యాటక ప్రాంతాలు, బీచ్ లకు వెళ్లాలిసీవీడ్ లాంటి కొత్త ప్రత్యామ్నాయాలను ఎంచుకోవటం ద్వారా అదనపు ఆదాయం సంపాదించేలా చర్యలు చేపడతాం మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచటమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందికానీ రాష్ట్రంలో దురదృష్టవశాత్తూ ఓ గొడ్డలి పార్టీ లేనిపోని కుట్రలు చేస్తోందికూటమి ప్రజా ప్రభుత్వం సంక్షేమం చేస్తుంటే గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలు చేస్తోందిబాబాయ్ హత్య నుంచి దస్తగిరి వరకూ హత్యలు చేస్తూ రాష్ట్రాన్ని వెనక్కు లాగుతోంది60 శాతం సబ్సీడితో 200 మెకనైజ్డ్ బోట్లను మత్స్యకారుల కోసం మంజూరు చేస్తున్నాం మిగతా మొత్తాన్ని సులువైన వాయిదాల్లో చెల్లించేలా చర్యలు చేపడతాలువైన సీవీడ్ సాగు ద్వారా మత్స్యకారులు, మహిళలకు అదనపు ఆదాయం వచ్చేలా చేస్తాంమత్స్యకార యువతకు నైపుణ్యాలు నేర్పి ఆదాయాన్ని రెట్టింపు చేసేలా ప్రయత్నాలు చేస్తాం ప్రజాప్రతినిధులు, అధికారులు అంతా ప్రజల సేవకులమే. జవాబుదారీతనంతో పనిచేయాలనే లక్ష్యాన్ని పెట్టాం.

తుమ్మలపెంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం. పరిశ్రమల కేంద్రంగా నెల్లూరు జిల్లా మారుతోంది. రాబోయే రోజుల్లో కావలి కనకపట్నం గా పాత పేరు సార్థకమవుతుంది. 50 రోజుల్లోనే జిల్లా లో పదివేల కోట్లు పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయి.

# ప్రపంచ గిన్నిస్ రికార్డు కి కరాటే లో ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను

- రేవంత్ డిఫెన్స్ (కరాటే) స్కూల్ కోచ్ మరకాల రేవంత్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రతిభ

**జనసముద్రం న్యూస్**

ఏప్రిల్ నెల 26వ తేదీన హైదరాబాదు నగరంలో భారీ ఎత్తున నిర్వహించిన కరాటే గిన్నిస్ ప్రపంచ రికార్డ్స్ లో తిరువూరు నియోజకవర్గంలో రేవంత్ డిఫెన్స్ (కరాటే) స్కూల్ కోచ్ మరకాల రేవంత్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు పాల్గొని ప్రపంచ గిన్నిస్ రికార్డును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గిన్నిస్ రికార్డు సాధించిన విద్యార్థిని విద్యార్థులను, కోచ్ రేవంత్ కుమార్ ని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను విజయవాడ జనసేన పార్టీ కార్యాలయంలో వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రేవంత్ డిఫెన్స్ (కరాటే) స్కూల్ కోచ్ మరకాల రేవంత్ కుమార్ మాట్లాడుతూ అనిగళ్ళ శ్రీ శారద మనస్వి, అనిగళ్ళ నిఖిల్ పవన్, కొంగల్ జెస్సి, నోముల శ్రీ శ్రాకృత్య అనే విద్యార్థులు సుమారు మూడు సంవత్సరాలు పాటు కఠినమైన కరాటే శిక్షణ నేర్చుకొని ఏప్రిల్ నెల 26వ తేదీన హైదరాబాదులో నిర్వహించిన గిన్నిస్ ప్రపంచ రికార్డును కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.



ప్రపంచ గిన్నిస్ రికార్డ్ సాధించిన విద్యార్థులు కామన్వెల్త్ క్రీడలకు కూడా ఎంపికైనట్లు తెలిపారు. రేవంత్ డిఫెన్స్ (కరాటే) స్కూల్ తిరువూరు నియోజకవర్గంలో సుమారు 8 సంవత్సరాల నుండి వందమంది విద్యార్థులకు కరాటే శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇకపై నుండి కూడా తిరువూరు నియోజకవర్గంలో ఉన్న ఆసక్తి ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు కరాటే క్రీడలలో శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. విద్యతోపాటు క్రీడలు కూడా నేటి యువతరానికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని తెలిపారు. క్రీడలలో రాణిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా మంచి ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టైలర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కోలగాని సత్యనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీకృష్ణ ప్రియ పాల్గొన్నారు.

# సీఎంకు పాటూరు చేనేత చీరలు అందించిన కలెక్టర్

**నెల్లూరు, మే 19, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

తుమ్మలపెంట పర్యటన విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి హెలిపాడ్ లో పాటూరు కాటన్ మరియు సిల్క్ చీరలను నెల్లూరు జిల్లా కలెక్టరు హిమాన్షు శుక్ల అందించారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ, పాటూరు గ్రామమూలలో, మరియు నెల్లూరు రూరల్ మండలం నారాయణరెడ్డిపేట గ్రామము, కళా నైపుణ్యం గల చేనేత పారిశ్రామికులచే తయారు కాబడుచున్నవి. ఈ చీరల గొప్పతనాన్ని సీఎంకు కలెక్టర్ వివరించారు. గుమ్మల దిబ్బ, పాటూరు, నారాయణ రెడ్డి పేట గ్రామాల్లో సుమారుగా 225 మంది చేనేత కార్మికులు ఈ నైపుణ్యముగల పట్టుచీరలను తయారు చేయుచూ, ప్రాచీన కళను అందిపుచ్చుకొని ఈ చేనేత చీరలను తయారు చేయుచున్నారు.ఈ కార్మికులు తమ వృత్తి నైపుణ్యమును తరతరాలుగా కొనసాగించుచు ప్రాచీన కళ



అయినటువంటి చేనేత కలను అంతరించిపోకుండా కాపాడుతూ చేనేత వృత్తిని కొనసాగించు చున్నారు. ఈ చీరలు స్థానికంగా గల చేనేత కార్మికులచే ప్రత్యేకమైన కాటన్ మరియు సిల్క్ ను ఉపయోగించి తయారు చేయడం వలన ఇవి చాలా తేలికగాను మన్నికగాను ఉండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రాచీన చేనేత కళా ఔన్నత్యమును కాపాడుచున్నవి.

# సీతానగరంలో మహిళలకు కుట్టు శిక్షణ పరీక్షలు

**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 19/ జనసముద్రం న్యూస్ :**



రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ పరీక్షలు నిర్వహించారు. ఎంపీడీఓ భారతి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పి.వి.ఆర్ స్కిల్ సెంటర్ ఎగ్జామినర్ స్వర్ణలత, బీసీ కార్పొరేషన్ ఏఈఓ కేఆర్ విజయ, జిల్లా కోఆర్డినేటర్ వి.వి. నరసింహస్వామి పాల్గొని అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు అతి త్వరలోనే సర్టిఫికెట్లతో పాటు ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నట్లు అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# మత్స్యకార కుటుంబంతో ముఖ్యమంత్రి చంద్రబాబు భోజనం

- కుటుంబ సభ్యులతో కలిసి కింద కూర్చుని భోజనం చేసిన సీఎం

**నెల్లూరు, మే 19, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లా కావలి మండలం తుమ్మలపెంటలో ఓ మత్స్యకార కుటుంబం ఇంట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భోజనం చేశారు. మార్కెట్‌లో స్వయంగా చేపలు కొనుగోలు చేసిస్థానిక మత్స్యకారుని ఇంటికి వెళ్లి వండించుకుని తిన్నారు. కుటుంబ సభ్యుడిలా వారితో కలిసి కింద కూర్చుని భోజనం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో పర్యటించారు. కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో నిర్వహించిన 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమంలో పాల్గొన్నఅనంతరం స్థానిక చేపల మార్కెట్‌ను సందర్శించి మత్స్యకారులతో మాట్లాడారు. అక్కడ ఉన్న మహిళా వ్యాపారుల నుంచి చేపలు కొనుగోలు చేశారు. మార్కెట్ సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రికి మత్స్యకారుడు తానంగారి బాబు, ఆయన కుమారుడు గిరి స్వాగతం పలికారు. సీఎం తమ మార్కెట్‌కు రావడం పట్ల మత్స్యకారులు, వ్యాపారులు ఆనందం వ్యక్తం చేశారు. మత్స్యకారుడు తానంగారి బాబుతో మాట్లాడిన ముఖ్యమంత్రి... వారి జీవనోపాధి, చేపల వేట పరిస్థితులు, మార్కెట్‌లో చేపల విక్రయాలపై అడిగి తెలుసుకున్నారు. 'మత్స్యకారుల సేవలో' పథకం ద్వారా



ఏడాదికి అందుతోన్న రూ.20 వేల ఆర్థిక సాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతోందని బాబు సీఎంకు వివరించారు. స్థానికంగా లభించే చేపల రకాల గురించి సీఎం ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.

### మత్స్యకారుడి ఇంటముఖ్యమంత్రి భోజనం



మార్కెట్‌లో సందర్శన అనంతరం స్థానిక మత్స్యకారుడు తానంగారి బాబు ఆహ్వానం మేరకు సీఎం వారి ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ లో కొనుగోలు చేసిన చేపలు తీసుకుని వెళ్లారు. తానంగారి బాబు సతీమణి వెంకమ్మ ముఖ్యమంత్రి తెచ్చిన చేపలను తమ ఇంట్లో వండారు. వెంకమ్మ చేపల పులుసు పెట్టే సమయంలో సీఎం చంద్రబాబు అక్కడే ఉండి కూర వండే విధానాన్ని పరిశీలించారు. సరదాగా కొద్దిసేపు గరిటె తిప్పారు. ఇటీవల బిడ్డకు జన్మనిచ్చిన వెంకమ్మ కుమార్తెతో మాట్లాడి తల్లీబిడ్డ బాగోగుల గురించి ఆరా తీశారు. వెంకమ్మ చేపల కూర సిద్ధం చేయడంతో వారి ఇంట్లోనే కుటుంబ సభ్యులతో కలిసి కింద కూర్చుని భోజనం చేశారు. ఈ సందర్భంగా సీఎం స్వయంగా తన చేతులతో వారికి చేపల పులుసును వడ్డించారు. అనంతరం వారితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రూప్ ఫోటో దిగారు. తమఇంటికి వచ్చిన ముఖ్యమంత్రికి తానంగారి బాబు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# నెల్లూరు జిల్లా తీరప్రాంతంలో నిరంతర పర్యవేక్షణ కోసం జాయింట్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ ఫర్ సీ పెట్రోలింగ్ కేంద్రాన్ని






**నెల్లూరు, మే 19, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

మెరైన్ పోలీస్, మత్స్యశాఖ, అటవీశాఖ, స్థానిక మత్స్యకారులతో సంయుక్తంగా సీ పెట్రోలింగ్ జాయింట్ యాక్షన్ టాస్క్ ఫోర్సు ఏర్పాటు

ఇతర రాష్ట్రాల మత్స్యకారుల బోట్లు చొరబడకుండా గస్తీ కోసం శాటిలైట్ చిత్రాల సాయం కూడా తీసుకోవాలని నిర్దేశించిన ముఖ్యమంత్రిడ్రోన్ల ద్వారానూ గస్తీ నిర్వహించి హెచ్చరికలు జారీ చేసేలా సాంకేతికతను ప్రదర్శించిన అధికారులుఏపీ సరిహద్దుల్లోని సముద్ర జలాల్లోకి ప్రవేశించిన పొరుగు రాష్ట్రాల బోట్లకు తెలుగు, తమిళం ఇతర భాషల్లో హెచ్చరికలు జారీ చేసేలా డ్రోన్ల వినియోగంమత్స్యకారుల సేవలో బహిరంగ సభా వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ, ఉద్యాన శాఖల స్టాళ్లను తిలకించిన ముఖ్యమంత్రి స్థానికంగా పండిన మామిడి కాయలను పరిశీలించి రైతును అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు సీవీడ్,సహా డీఆర్డీఓ ఇతర వెపన్ సిస్టమ్స్ తయారీ కంపెనీల స్టాళ్లను సందర్శించిన ముఖ్యమంత్రి స్థానిక మత్స్యకార బోట్లు అంతర్జాతీయ జలాల్లోకి వెళ్లినప్పుడు హెచ్చరికలు వచ్చేలా జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థలను పరిశీలించిన సీఎం

రాష్ట్రవ్యాప్తంగా నీటి వనరుల్లో ఫిష్ సీడ్ ను అందించేలా మత్స్యశాఖకు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి

# వాకాడు మండలంలో ఘనంగా బడి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన జిల్లా,మండల విద్యాశాఖ అధికారులు

**నెల్లూరు, మే 19, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

వాకాడ మండలం పరిధిలోని వాకాడు గ్రామం నందు మంగళవారం బడి పిలుస్తోంది ప్రచార రథాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ ప్రారంభించారు. 22వ రోజు వాకాడు నందు బడి పిలుస్తోంది కార్యక్రమానికి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు అలాగే మండలం నందు పదవ తరగతి నందు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన సన్మానించారు ఈ మేరకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులతో కలిసి ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల నందు ఉచితం గా సర్వేపల్లి రాధాకృష్ణ కిట్ నందు యూనిఫాం,



బూట్లు,పాఠ్యపుస్తకాలు,విశాలమైన తరగతి గదులు , ప్రతి తరగతి నందు ఐఎఫ్పి పిఏ పిఏఎన్ఈఎల్ ద్వారా విద్యను అందిస్తున్నారని , ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎన్, టి ఎ ఆర్ ఎల్ కార్యక్రమాలు,మధ్యాహ్న భోజన పథకంను,లీప్ యాప్ యొక్క ఉపయోగాలను తెలియజేయడం జరిగినది . జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రవేట్ పాఠశాల నుండి పదిహేను మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో నూతనం గా చేరడం జరిగినది అనంతరం బాలి రెడ్డి పాలెం, వాలమేడు, తుపిలిపాలెం, కొం దూరు, దుగరాజపట్నం, రావిగుంటపాలెం మూల పడవ, శ్రీహరిపురం, రాయ దొరువు, తిరుమూరు ఇతర గ్రామాలలో ప్రచార రథం పర్యటించినది

ఈ కార్యక్రమం నందు సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, వాకాడు మండల అభివృద్ధి అధికారి సాయి ప్రసాద్ మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్, నసీం అలీ ,మండల టిడిపి నాయకులు మధు రెడ్డి , మండల టిడిపి కన్వీనర్ కృష్ణమూర్తి టిడిపి నాయకులు దినకర్ బాబు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మరియు మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొనడం జరిగినది

# తాగునీటి సమస్యను పరిష్కరించాలి





- సిద్దిగాళ్ల శ్రీనివాసులు

**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 19**

రాయచోటి: మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డు ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించాలని మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ

ఇందిరమ్మ కాలనీలో గత 20 రోజులుగా సరైన తాగునీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు నీటి కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని అందించడంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు

కాలనీలో ఉన్న పైప్‌లైన్ సమస్యలను వెంటనే పరిశీలించి, తగిన మోటార్లు ఏర్పాటు చేసి ప్రతి రోజు క్రమం తప్పకుండా తాగునీరు సరఫరా చేయాలని అలాగే తాగునీటి సమస్య శాశ్వత పరిష్కార మార్గమైన వెలిగల్లు ప్రాజెక్టు పైపులైన్ ద్వారా ఏర్పాటు చేయాలని ప్రజా సమస్యల పరిష్కారంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన హెచ్చరించారు.

ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జగన్ బాబు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు పి ఆంజనేయులు, మహేష్, మహిళా సమాఖ్య నాయకురాలు రమాదేవి, పట్టణ నాయకులు మల్లీ, బాబా తదితరులు పాల్గొన్నారు

# సైకిల్లో విధులకు వెళుతున్న ఫారెస్ట్ అధికారి గాయం శ్రీనివాసులు

**నెల్లూరు, మే 19, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపు మేరకు ఇంధనం పొదుపులో భాగంగా తమ విధులకు గూడూరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివాసులు సోమవారం సైకిల్ పై ప్రయాణించారు. ప్రభుత్వం కేటాయించిన వాహనాన్ని పక్కనపెట్టి వాతావరణ కాలుష్యం నివారణ కొరకు, ప్రధానంగా ఇంధనంపొదుపు చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం సూచనలతో, తన లక్ష్యసాధనలో భాగంగా తమ విధులను సైకిల్ పైనే నిర్వహించి పలువురు ఉద్యోగులకు ఆదర్శప్రాయుడయ్యాడు గూడూరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ తండ్రి కూడా తన



ఉద్యోగ విధి నిర్వహణలో సైకిల్ మీద వెళ్లి ఉపాధ్యాయ ఉద్యోగం చేసే వారన్నారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తనవంతుగా భావించి అందరికన్నా ముందు పనిచేయడమే లక్ష్యం అన్నారు, పచ్చదనం, ప్రకృతి సంపద అయిన వన్య ప్రాణులను కాపాడడం, ప్రస్తుత అటవీ ప్రాంతాన్ని కాపాడుతూ ఉద్యోగ జీవితములో వాటికి అధిక ప్రాధాన్యత తో అంకితభావంతో పనిచేస్తున్నాను అన్నారు, ప్రకృతి పర్యావరణ ప్రేమికుడిగా ఆ శాఖలో గుర్తింపు పొంది, విధి నిర్వహణలో ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించి, పలుసార్లు ఉత్తమ ఉద్యోగి గా రాష్ట్ర మంత్రుల సే , ఆ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ లు ద్వారా ఉత్తమ అవార్డులు అందుకున్నారు, రాబోవు రోజుల్లో గాయం శ్రీనివాసులు ప్రభుత్వ ఉద్యోగులకే ల్యాండ్ మార్క్ నిలబడతాడు .

# ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి





**బాపులపాడు (బండారగూడెం): జనసముద్రం పొద్దునే సురేష్**

బాపులపాడు మండలం బండారగూడెం గ్రామంలో మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ విప్లవ యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామంలోని సిపిఎం స్థూపం వద్ద ఏర్పాటు చేసిన సుందరయ్య చిత్రపటానికి సిపిఎం నాయకులు బర్రె లెనిన్ పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పీడిత ప్రజల విముక్తి కోసం, కార్మిక, కర్షక లోకం అభ్యున్నతి కోసం సుందరయ్య గారు చేసిన పోరాటాలు, ఆయన నిరాడంబర జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ నివాళులర్పించే కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సముద్రపు చంటి, ఎస్. నాగేంద్రం, కలతోటి రాజు, బొడ్డు బాబులతో పాటు స్థానిక ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐటీ మంత్రి నారా లోకేష్ ను కలిసిన ఏపీ ప్రభుత్వ విప్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

- గన్నవరంలో సి-డాక్ కేంద్రం ఏర్పాటుపై కీలక చర్చలు
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో మాట్లాడి ప్రాజెక్టు ప్రక్రియ వేగవంతం చేస్తానని మంత్రి లోకేష్ హామీ
- రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా రూ.200 కోట్ల కేంద్ర నిధులతో సి-డాక్ ప్రాజెక్టు
- గన్నవరం జనసముద్రం ప్రతినిధి



సురేష్

గన్నవరం నియోజకవర్గాన్ని ఐటీ, ఉపాధి రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు కృషి చేస్తున్నారు. గన్నవరంలో ప్రతిష్టాత్మక సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సి-డాక్) కేంద్రం ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు కై మంగళవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేకంగా కలిసి చర్చించారు. గన్నవరంలో సి-డాక్ బృందం పర్యటించి కేంద్రం ఏర్పాటు కోసం చర్చలు జరిపిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్, కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో స్వయంగా మాట్లాడి ప్రాజెక్టు మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు. దేశంలోనే 13వ సి-డాక్ కేంద్రంగా గన్నవరం ఎంపిక కానుండగా, ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.200 కోట్ల నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. సి డాక్ ఏర్పాటు అయితే స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలతో భాగస్వామ్యం కుదుర్చుకుని విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వీఎల్ఎస్ఐ వంటి ఆధునిక సాంకేతిక విభాగాల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తారనీ యార్లగడ్డ తెలిపారు. భగవంతుడి దయతో, మంత్రి నారా లోకేష్ కృషితో అతి త్వరలోనే సి-డాక్ కేంద్రం గన్నవరానికి వస్తుందని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# సీఎం చంద్రబాబుకు ఘనస్వాగతం



**నెల్లూరు, మే 19 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

మత్స్యకార సేవలు కార్యక్రమంలో భాగంగా కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామానికి విచ్చేసినరాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడికి ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. తుమ్మలపెంట ప్రజావేదిక సమీపంలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్‌కు మంగళవారం ఉదయం 11.10 గంటలకు సీఎం చేరుకున్నారు. సీఎంకు జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ ఎండి ఫరూక్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల తదితరులు ఘనస్వాగతం పలికారు.

### ఘనంగా వీడ్కోలు

మత్స్యకార సేవలో కార్యక్రమం అనంతరం సాయంత్రం 5.21 గంటలకు హెలీప్యాడ్‌కు చేరుకున్న సీఎం, హెలీకాప్టర్‌లో బయలుదేరివెళ్లారు. సీఎంకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.

# మాచర్ల ఎంఆర్ఓ ఆఫీసులో జరిగిన పొలిటికల్ మీటింగ్

**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, మే 19 ;**

మాచర్ల పట్టణంలోని ఎంఆర్ఓ కార్యాలయంలో పొలిటికల్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్ కు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు మాచర్ల మండలం ఎంఆర్ఓ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కమిషనర్, ఐదు మండలాల ఎంఆర్ఓ లు పాల్గొన్నారు.

పెండింగ్ క్లెయిమ్ విషయమై త్వరత గతిన పరిష్కరించాలని మరియు ా×= మాపింగ్ గురించి త్వరత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

జీడీూ పార్టీ నర్సరావుపేట పార్లమెంటు ఎంపీగా పోటీ చేసిన నాయకుడు జెట్టిపాలెం వెంకటేష్, జాంబవ రాజు పాల్గొన్నారు. 9వ వార్డు సెర్నీ కాలనీ బూత్ ని,



మార్చాలని కోరారు. ఎరుకల కాలనీకి మార్చాలని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మండల ఎంఆర్ఓ కి మరియు మాచర్ల మున్సిపాలిటీ కమిషనర్ కి సమస్యను వివరించారు. త్వరలోనే మీ సమస్యను ఎంక్వయిరీ చేసి ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా సూచనలు మేరకు పరిష్కరిస్తామని తెలియజేశారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డ్ విశ్రాంత ప్రధాన అధికారి కీ.శే. సూరే. రామిరెడ్డి 5,వ వర్ధంతి సందర్భంగా అద్భుత అన్నదానం

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మే 19**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రధాన నగరం హైదరాబాద్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రధాన అధికారి విశ్రాంత ఆఫీసర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం ఎగవ సిద్ధవరం గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు సురే రామిరెడ్డి వారి 5,వ వర్ధంతి సందర్భంగా వారి ధర్మపత్ని సతీమణి సూరే. శోభారాణి, ఎన్. ఆర్. ఐ ఆస్ట్రేలియా నివాసులు కోడలు సూరే మాధురి కుమారుడు నితేష్ రామిరెడ్డి మరియు మనవరాలు ప్రాప్తిని ఎన్.ఆర్.ఐ నుండి ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 19 -05-2026న ఉదయం మధ్యాహ్నం, సాయంత్రం మూడు పూటలా అద్భుత ప్రత్యేక భారీ అన్నదాన కార్యక్రమం జరిపించారు ఈ కార్యక్రమంలో ఆ దారిన వెళ్లే చిరు వ్యాపారులు బాటసారులు ఆకలి తీర్చుకున్నారు గొప్ప అద్భుత



అన్నదాన కార్యక్రమం జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చల్ల లక్ష్మీకర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు పూటలా భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఎంతోమంది ఆకలి తీర్చిన ఈ కార్యక్రమం ఆస్ట్రేలియా దేశం నుండి ఎన్ ఆర్ ఐ ఆస్ట్రేలియా దేశం నుండి సూరే వారి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాటుచేసి ఎంతోమంది ఆకలి తీర్చి గొప్ప మానవత్వం చాటుకున్నారు మొదటగా విశ్రాంత బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రధాన అధికారి కీర్తిశేషులు సూర్య రామిరెడ్డి వారికి ప్రత్యేక నివాళులు తెలిపి వారి కుటుంబ సభ్యులకు సూరే వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలతో కూడిన ధన్యవాదాలు తెలిపిన జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమ బృందం జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ప్రత్యేకంగా ఒక ప్రకటనలో పత్రికారంగానికి తెలిపారు

ఇలాగే అన్నదానం చేయదలచిన వారు ఒక వారం రోజులు ముందుగా క్రింది మొబైల్ నెంబర్ సంప్రదించి రిజిస్ట్రేషన్ చేపించుకొని వలసిందిగా జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమ వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బిబి చాన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ 970 3105755,9030068619,8919311024,9440 883354.

# చేబ్రోలు పీఎస్ ను సందర్శించిన ఏలూరు రేంజ్ ఐజీ జీవిజి అశోక్ కుమార్

**జన సముద్రం న్యూస్ ఉంగుటూరు ప్రతినిధి మే 19:**

ఏలూరు రేంజ్ ఐజీ జీవిజి అశోక్ కుమార్ మంగళవారం చేబ్రోలు పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, డీఎస్పీ శ్రవణ్ కుమార్ ఐజీకి పుష్పగుచ్ఛం అందించి ఘనస్వాగతం పలికారు. అనంతరం పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు.

పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఐజీ, స్టేషన్‌ను అత్యంత పరిశుభ్రంగా నిర్వహిస్తున్న తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ సిబ్బందిని అభినందించారు. రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు విధానాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను నిడమర్రు సీఐ రజనీకుమార్, చేబ్రోలు ఎస్ఐ సూర్యభగవాన్ వివరించారు. దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని ఐజీ వారిని ఆదేశించారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యత ఎంతో కీలకమని పేర్కొన్న ఐజీ, ప్రతి గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా



అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి విధులు, బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో భద్రతా చర్యల భాగంగా వారికి హెల్మెట్లు అందజేశారు.

ఇటీవల విడుదలైన టెన్త్, ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బంది పిల్లలను ఐజీ ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, మహిళా సంరక్షణ కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల పక్షన నిలిచిన మహానేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య.

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 19:**

పేదల పక్షాన నిలిచినమహానేత కామ్రేడ్ పుచ్చపల్లి సుందరయ్య41 వ వర్ధంతి సందర్భంగా మంగళవారశీ ఒంటిమిట్ట మండల కేంద్రంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన సిపిఎం మండల కార్యదర్శి కోనేటి నరసయ్య.

ప్రజల విముక్తి కోసం జీవితాన్నే అంకితం చేసిన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో త్యాగం నిజాయితీ, నిరాడంబర జీవనం, ప్రజల పట్ల అపారమైన నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన మహానేత కామ్రేడ్ సుందరయ్య అన్నారు. భూస్వామ్య వ్యవస్థలో రైతులు కూలీలు ఎదుర్కొంటున్న దోపిడి



ఆయనను తీవ్రంగా కలిసి వేసింది అదే ఆయనను కమ్యూనిస్టు భావజాలం వైపు నడిపించింది స్వతంత్రం ఉద్యమంలో పాల్గొన్న ఆయన తర్వాత రైతాంగ,కార్మిక ఉద్యోమాలకు తన జీవితాన్నే అంకితం చేశారు అన్నారు. భూ సంస్కరణలు,కార్మిక హక్కులు,సామాజిక న్యాయం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేసిన వాదనలు ఇప్పటికీ ప్రసంగికారంగానే ఉన్నాయన్నారు. సమాజంలో ఉన్న అసమానతలును తొలగించాలంటే ప్రజా ఉద్యమాలు మార్గమని ఆయన నమ్మారు.కులం,మతం ప్రాంతం పేరుతో ప్రజలను విడతీయకుండా శ్రమజీవుల ఐక్యత కోసం ఆయన కృషి చేశారు ప్రజాస్వామ్యం హక్కులను కాపాడుకోవాలంటే సంఘటిత పోరాటాలు అవసరమని ఆయన జీవితం చెపుతుంది అన్నారు. దేశంలో నేడు పెరుగుతున్న ఆర్థిక అసమానతలు కార్పొరేట్ దోపిడీ నిరుద్యోగం రైతుల సంక్షేపం కార్మిక హక్కుల హరణ సామాజిక వివక్ష వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయన్నారు ఈ సమయంలో కామ్రేడ్సుందరయ్య ఆలోచనలు మరింత స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు పి సురేష్ బాబు, యస్ వెంకటసుబ్బయ్య, ప్రజలు పాల్గొన్నారు.


# డీజిల్, మేత ధరల పెరుగుదలతో కుదేలవుతున్న ఆక్వా రైతులు

- డీజిల్, మేత,మార్కెటింగ్ దళారులు
- వీటనింటిని ఎదుర్కోవడం కష్టతరం
- ఏం చేయాలో పాలిపోని స్థితిలో ఆక్వా రైతులు

**భీమవరం మే 19 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా ఆక్వా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు డీజిల్ ధరలు రోజురోజుకూ పెరుగుతుండగా, మరోవైపు రొయ్యల మేత ధరలు భారీగా పెరగడంతో సాగు వ్యయాలు అమాంతం పెరిగిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువుల్లో నీటి మార్పిడి, ఏరియేషన్ మోటార్ల నిర్వహణ కోసం భారీగా డీజిల్ వినియోగించాల్సి వస్తుండటంతో రైతులపై అదనపు భారం పడుతోంది.

ఇక రొయ్యల మేత ధరలు కూడా గతంతో పోలిస్తే గణనీయంగా పెరగడంతో పెట్టుబడి రెట్టింపైందని రైతులు చెబుతున్నారు. కానీ మార్కెట్‌లో రొయ్యల ధరలు మాత్రం స్థిరంగా లేకపోవడం మార్కెట్లో దళారీ వ్యవస్థ




పెరిగిపోవడంతో అమ్మిన సరుకు సొమ్ము చేతికి వస్తుందో లేదో అనే ఆందోళన వీటన్నింటిని ఎదుర్కొంటూ ఆక్వారైతు కాలం వెళ్లబడుతున్నాడు. పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదని వాపోతున్నారు. బ్యాంకు రుణాలు, ప్రైవేట్ అప్పులతో సాగు చేస్తున్న చిన్న, మధ్య తరహా రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.ప్రభుత్వం డీజిల్‌పై సబ్సిడీ ఇవ్వాలని, మేత ధరలను నియంత్రించాలని, ఆక్వా రైతులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఆక్వా సాగు పూర్తిగా దెబ్బతిని రైతులు మరింత నష్టాల్లో కూరుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలి

- సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు

**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 19**

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలంలోని గునిగుంట్ల, గురిగింజకుంట గ్రామాలలో మంగళవారం గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యలను సిపిఐ నాయకులు ప్రత్యక్షంగా పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామీణ పేద ప్రజలకు జీవనాధారంగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ బలహీనపరచకూడదని, యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.



గ్రామాల్లో వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి హామీ పనులే పేద కూలీల కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని అన్నారు. కానీ ప్రస్తుతం పని దినాలు తగ్గించడం, వేతనాల చెల్లింపుల్లో జాప్యం, పని కోరిన వారికి సమయానికి పనులు కల్పించకపోవడం వంటి సమస్యలతో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో కూలీలకు కనీసం 200 రోజుల పని కల్పించాలని, కూలీ రేట్లు పెంచి జీవన వ్యయాలకు అనుగుణంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అలాగే పని చేసిన కూలీలకు వారాల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉంచడం అన్యాయమని, వెంటనే బకాయిలు విడుదల చేసి సమయానికి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కాలువలు, రోడ్లు, నీటి సంరక్షణ పనులు ఉపాధి హామీ ద్వారా జరుగుతున్నాయని, ఈ పథకం గ్రామాభివృద్ధికి కూడా ఎంతో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా కోట్లాది మంది పేదల జీవనాధారంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు మానుకోవాలని, కూలీల హక్కులను కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. కూలీల సమస్యల పరిష్కారానికి సిపిఐ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు జగన్ బాబు, ఆంజనేయులు, గ్రామ కూలీలు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**గన్నవరం నియోజకవర్గం ప్రతినిధి సురేష్**

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిని పురస్కరించుకుని విజయవాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, పుచ్చలపల్లి సుందరయ్య నిరాడంబర జీవితం, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి తరానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జీవితాంతం కట్టుబడి పనిచేసిన మహానేతగా సుందరయ్య చరిత్రలో చిరస్థాయిగా



నిలిచిపోతారని పేర్కొన్నారు. సుందరయ్య చూపిన మార్గంలో పయనించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో చింతల తండా గ్రామంలో తనిఖీలు

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి మే 19**

పల్నాడు జిల్లా ఎస్పీ, గురజాల డీఎస్పి ఆదేశాల మేరకు మాచర్ల మండలం చింతలతండా గ్రామంలో మంగళవారం ఉదయం విజయవంతంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. మాచర్ల రూరల్ సీఐ షేక్ నఫీస్ బాషా నేతృత్వంలో, విజయపురి సౌత్ ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో 24 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, 1 ట్రాక్టర్ మరియు 14 గొడ్డళ్లు స్వాధీనం చేసుకునినట్లు పోలీసులు తెలిపారు. కార్డెన్ సెర్చ్‌లో మాచర్ల సీఐ మహమ్మద్ నజీర్ బేగ్, 6 గురు ఎస్ఐలు మరియు సుమారు 40 మంది పోలీసులు పాల్గొని గ్రామ పరిధిలో శాంతి, చట్టపాలన కొనసాగుతున్నదని నిర్ధారించుకున్నారు. మూడర్గాల అసాధారణ వాహనాలపై జరిపిన తనిఖీలు సంబంధిత





ధరణాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ డ్రైవర్‌ల ఉదంతాల స్థానిక రికార్డుల ప్రకారం పరిశీలించబడ్డాయి.

పోలీస్ విధులు నిర్వహణలో స్థానికంగా జరిగిన అవాంఛనీయ చర్యలపై షేక్ నఫీస్ బాషా తెలిపిన ప్రకారం, స్వాధీనం చేసిన వాహనాలు మరియు పరికరాలపై తదుపరి అవసరానికి అనుగుణంగా అనుమానితులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించబడింది. చూపిన సహకారం మరియు గ్రామస్తుల సహాయానికి మాచర్ల పోలీస్ శాఖ కృతజ్ఞతలు వ్యక్తం చేసింది.


ఈ కార్డెన్ సెర్చ్ ప్రజల శాంతి భద్రతను పెంచేందుకు, నిషేధిత చలనం తగ్గించేందుకు మరియు పారదర్శక రహదారి నిర్వహణకు తీసుకున్న ముందుగానే చర్యగా వివరించారు.

# దిరుసుమర్రులో జోరుగా అక్రమ మట్టి రవాణా



**భీమవరం మే 19 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం దిరుసుమర్రు గ్రామ పరిసర ప్రాంతాల్లో అక్రమ మట్టి రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. అనుమతులు లేకుండానే ట్రాక్టర్ల, భారీ వాహనాలు ద్వారా భారీగా మట్టిని తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామ రహదారులపై అధిక



లోడుతో వెళ్తున్న వాహనాల కారణంగా రోడ్లు దెబ్బతింటుండటంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మట్టి ట్రాక్టర్ల ప్రవాహం వల్ల రహదారి వెంబడి ఉన్న ఇళ్లలోకి దుమ్ము చేరుతుంది అని ఇప్పటికైన అధికారులు స్పందించి సమస్య పరిస్కారం చేయాలనీ కోరుతున్నారు.

జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వేగంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు ప్రజలకు ఇబ్బందిగా మారాయి. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమ రవాణాదారులు మరింత రెచ్చిపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# లక్కిరెడ్డి పల్లెలో కిషోర్ వికాసం చట్టాల పైన అవగాహన కార్యక్రమం





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 19**

మహిళా శిశు అభివృద్ధి లక్కీరెడ్డి పల్లె లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నేడు కిషోరి వికాసం, చట్టాల పైన అవగాహన కార్యక్రమం బాలసదానం నందు ఘనగా నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమం లో బాల రక్షణ అధికారి వెంకట రవి కుమార్ మాట్లాడుతూ బాల చట్టాలపైన పిల్లలు అవగాహనా కలిగి ఉండాలి అని మంచి విద్య మరియు మంచి ఆరోగ్యం గురించి వివరించారు తరువాత ఐసిడిఎస్ సూపర్వైజర్ దాదిబి మాట్లాడుతు బాల్య వివాహాలు నేరం అని ఎవరైనా బాల్యవివాహాలు చేస్తుంటే మా దృష్టికి తీసుకురావాలని లేదా 100కు డయల్ చేసి విషయం పోలీసు వారికి తెలియజేయాలని సూచించారు అమ్మాయి 18 సంవత్సరాలు బాలుడు కి 21 సంవత్సరాలు నిండిన తరువాత వివాహం నిర్వహించాలి అని చెప్పారు ఈ తరువాత స్థానిక మహిళా పోలీస్ ప్రవీణ పాల్గొని పిల్లలకు చట్టాల పైన అవగాహనా కల్పించారు విద్య మీ హక్కు అని తెలిపారు ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికలు అంగన్వాడీ సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు

# సిఎం చంద్రబాబు కు వేమిరెడ్డి దంపతులు ఘన స్వాగతం

**నెల్లూరు, మే 19, జనసముద్రం జిల్లాప్రతినిధి.**

కావలి తుమ్మలపెంట

మత్స్యకారుల జీవనోపాధికి భరోసా కల్పించేందుకు 'మత్స్యకారుల సేవలో' పథకాన్ని కావలి నియోజకవర్గం తుమ్మలపెంట నుంచి లాంఛనంగా ప్రారంభించేందుకు మంగళవారం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు ని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు,సిఎం చంద్రబాబు వేమిరెడ్డి దంపతులను ఆత్మీయంగా పలకరించారు,వారి వెంట టిడిపి నాయకులు,అధికారులు ఉన్నారు.

